శ్రీ ఎ. భగవంతరావు:—జపాన్ పద్ధతిలో Small Scale Industries గాని, cottage Industries గాని ... చెప్పడం ... Handi crafts, Sericulture Village Industries వంటివి All India level లో 6 బోర్డులు ... Handi crafts Board, Coir Industries Board, All India Village Industries Board, Handloom Board ఈ రకంగా ... Small Scale Industries Board ఉన్నది. వారి programmes ... pattern of assistance ప్రకారం పంపించిన Schemes మాత్రమే ... అవకాశం ఉన్నదని సభ్యులు గమనించాలని కోరుతున్నాను.

శ్రీ వావిళాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షులు, కాలేజ ... co-operative లో వెసినమీద వదుల్చుతున్నారు. ... ఇండస్ట్రీస్ స్కీంకు ... ఆ ఇండస్ట్రీస్ వెస్టినుకు co-operative విషయంలో ... లేనందువల్ల సరిపడా staff లేనందువల్ల రిజిస్ట్రేషన్ విషయంలో చాల ఇబ్బందులున్నవి. కాబట్టి దానికి తగినంత staff ఇచ్చి expedite చేసేటట్లు ప్రయత్నం చెస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు:—దానికి కావలసినంత staff శాంక్షన్ చేశాము. ... రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు నిర్వర్తించటానికి గత ఐదారు మాసాలలో రెండువందల సూపర్‌వైజర్లను వైగానే రిక్రూట్ చేశాము.

శ్రీ యస్. వేమయ్య (అచ్చిరెడ్డిపాలెం—రాజమండ్రి):—అధ్యక్షా, మంత్రిగారు ... ప్రోత్సాహకాల్ సెంటర్స్ పనిచేస్తున్నాయని చెప్పారు. ఆ సెంటర్స్ ప్రస్తుతం ఎన్ని ... పనిచేస్తున్నవి? ... ప్రోత్సాహకాల్ సెంటర్స్ ... వచ్చినట్లయితే ప్రాంతంలో కూడా ప్రోత్సాహకాల్ సెంటర్స్ ...

శ్రీ ఎ. భగవంతరావు:—అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన ప్రశ్న చాలా కన్ఫ్యూజ్‌గా ఉన్నది హ్యాండిక్రాఫ్ట్స్‌లో ట్రయినింగ్ కమ్ ప్రొడక్షన్ సెంటర్స్ ఉన్నవి. సెరికల్చర్‌లో, స్మాల్ సేవింగ్ ఇండస్ట్రీస్‌లో, కాటేజ్ ఇండస్ట్రీస్‌లో ట్రయినింగ్ కమ్ ప్రొడక్షన్ సెంటర్ ఉన్నవి. నేను వీటిలో దేనిగురించి గౌరవసభ్యులకు సమాధానం చెప్పాలో నాకు అర్థం కావటంలేదు.

Smt. Mascoma Begum (*Pathergatti*).—Loans are being given for small scale industries. Will the Minister please tell us why there is such long delay in giving loans to people applying for such loans?

Sri A. Bhagavantha Rao:—There is absolutely no delay in granting loans under State Aid to Industries Act.

Issued on 2-2-1960

Volume. VIII

No. 1

3rd August, 1959, (Monday)

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

14 MAR 1960 Pages

Business of the House ... 1–6

Announcement re
Change in Party position ... 6

Adjournment Motion re:
High-handed behaviour of the Circle Inspector of Police, Suryapet, Nalgonda District —Postponed .. 6–7

Calling attention to matters of urgent public importance re·

High-handed behaviour of the Circle Inspector of Police of Mulug Taluq, Warangal District —Postponed .. 7

Distribution of agricultural loans to the ryots of Guntur District —Postponed ... 7–8

Motion re: Extension of time for presentation of the report of the Regional Committee on the Panchayat Samithis and Zilla Parishads Bill, 1959 —Adopted ... 8–12

Discussion on the Flood Situation ... 13–52

NOTE· *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

[*Part II – Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Sixth day of the Ninth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 3rd August, 1959

The House met at Half past Eight of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

BUSINESS OF THE HOUSE

శ్రీ బి. రత్నసభాపతి (బద్వెల్) : అధ్యక్షా, గత అసెంబ్లీ సమావేశ మంలో నేను మా బిల్లులకు సంబంధించి (కడపబిల్లా రిజిస్ట్రేషన్ కు సంబంధించి) కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పాను దానిపైన ఎంక్వైరీకూడ జరిగింది. అప్పుడు చీఫ్ మినిస్టరుగారు రిప్లయి ఇచ్చినప్పుడు నేను లేకపోవటం జరిగింది. దాని స్టేటుమెంటుకు సమాధానం ఇవ్వటానికి మాకు అవకాశం ఇస్తామని మీరు చెప్పారు దయయించి, రేపు, ఆ అవకాశం ఇవ్వటానికి వీలుంటుందా ?

ఆర్థికమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) : గవర్నరుగారు ఎడ్రసుపైన చర్చించేటప్పుడు, మాట్లాడటానికి అవకాశం ఉన్నది. అప్పుడు వారు మాట్లాడితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : అప్పుడు—చీఫ్ మినిస్టర్ గారు స్టేట్ మెంట్ ఇచ్చినీపుడు రత్నసభాపతిగారు లేరుట. వారు రేపు మాట్లాడవచ్చని అంటున్నారు. మీ రేమంటారు ?

ముఖ్యమంత్రి (శ్రీ యస్. నంజీవరెడ్డి) : మీరు, రూల్సుప్రకారం ఇవ్వ టానికి వీలుంటే ఇవ్వండి. నాకు ఆక్షేపంలేదు. నాకు అలాంటి అనుమతి ఇచ్చి స్తారని తెలిస్తే, నేనుకూడ ప్రిపేర్ అవుతాను. అయితే గౌరవసభ్యులు అప్పుడు

ఇక్కడ లేకపోవటం జరిగింది. లంచుటు గవర్నమెంట్ కాదన్న కేదు. ప్రత్యేకంగా, వారు లేకపోవటంవల్ల ఏర్పడిన కారణంగా, వారి [illegible] ప్రైమ్ ఇస్తామంటే. వాకు ఆక్షేపణలేదు. మీకు ఆ అధికారంఉంది. అయితే లేదు ప్రతిపాదన వ్యక్తంచేసిన తర్వాత, నేను జవాబు చెప్పినప్పుడు వారు లేకపోయి, "మంత్రిగారు చెప్పినప్పుడు నేను లేను, నాకు మళ్ళీ స్టేటుమెంటు ఇవ్వటానికి ఎప్పటాశం ఇవ్వండి" అని వారు అడుగుతారు. ఈపథంగా చేసి ఇంకొంతమంది వచ్చును

మిస్టర్ స్పీకర్ : ఎంక్వయిరీ జరిగింది కాబట్టి ఎ స్టేట్‌మెంట్ ఉండదు.

శ్రీ యస్. సంజీవరెడ్డి ఎంక్వయిరీ అయిపోయింది. నేను లిఖితంగా చెప్పాను. ఆనాడు, వారిక్కడ చెప్పిన ప్రకారం [illegible] నేను ఎంక్వయిరీ చేసి రిపోర్టు తెప్పించినాను. దానిని యీ హౌసుకు కూడ [illegible] పట్టారు. "ఆ దినం నేను లేను కాబట్టి, మళ్ళీ నేను స్టేటుమెంటు ఇస్తానంటే" వారికి అవకాశం ఇవ్వటం లేదని ఎ ఇష్టం.

శ్రీ బి. రత్నసభాపతి : పోయిన కడవ యీ అసెంబ్లీలో గుంటూరు విషయం గురించి ప్రస్తావన వచ్చినపుడు, నేను లేకపోవటము; దాని నాగిరెడ్డి గారు, చెన్నారెడ్డిగారు మళ్ళీ నాకు స్టేటుమెంటు ఇవ్వటానికి అవకాశం ఇవ్వాలని కోరటము; మీరు ఖచ్చితంగా ఇస్తానని చెప్పటముకూడా జరిగింది. ఆనాడు నేను చెప్పిన విషయాంశాలపైనే కాకుండా, మిగతా విషయాలుకూడ ప్రస్తావనకు వచ్చినవి. వాపైన కొన్ని ప్రత్యేకమైన చార్జెస్ కూడ చేయటం జరిగింది. దానికి నేను ఒక స్టేటుమెంటు ఇవ్వవలసి ఉంది గవర్నర్ గారి ఎడ్రసు దీనికి సంబంధం లేదు. గవర్నర్‌గారి ఎడ్రసుగురించి నేను చెప్పవలసిన విషయాలు చాల ఉన్నాయి. అది వేరే విషయము. అది దీనికి సంబంధించినది కాదు నేను చెప్పిన విషయాలు ఎంక్వయిరీ జరిగినపుడు చీఫ్‌మినిస్టరుగారు ఆ ఎంక్వయిరీ రిపోర్టు పైనసే తమ స్టేట్‌మెంట్ కన్‌ఫైన్ చేయకుండా, మిగతా విషయాలు కూడ చెప్పారు నేను చెప్పిన విషయాలపై ఎంక్వయిరీ జరిగింది. రిపోర్టు వచ్చింది. ఆ విషయం డ్రాప్ అయిపోయిందని అనుకొన్నప్పటికీ. నేను చెప్పవలసినవికూడ కొన్ని ఉన్నాయి. **At least to clear my name, I have got to make a statement....**

* ***Mr. Speaker :*** **Is it dropped ?**

Sri B. Ratnasabhapathi: **I have nothing to do with it, It is for Government to say whether it was dropped or not. It is for the Chief Minister to say. That is a different matter altogether. There are certain things on which I have got to reply and clear my name and on that point the Speaker was pleased to assure the Assem-**

bly last time that opportunity would be given to me to make a statement.

Mr. Speaker : Is it dropped or is it still going on ?

Sri N. Sanjeeva Reddy : The enquiry is dropped.

Mr. Speaker : Is there any action pending ?

Sri N. Sanjeeva Reddy : No. The case was dropped completely. Here, some wild allegations were made against the District Officers and of course I sent the senior most Revenue Board Member. We requested the Member to go along with the Revenue Board Member. These gentlemen went there; they held an enquiry, came back and I gave the information. There it ended.

Mr. Speaker : So, there is nothing pending.

Sri N Sanjeeva Reddy : There is nothing pending with the Government.

Mr. Speaker : Is any action contemplated against the Member ?

Sri N. Sanjeeva Reddy : I do not think we shall go to the extent of taking action against the Member. It is dropped. At least, today I feel it is all over, unless the hon. Member wants to raise it again and wants a further enquiry. It was dropped.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : అధ్యక్షా, గత అసెంబ్లీలో గౌరవ సభ్యులు ఒకరు కొన్ని ఆరోపణలు చేయటము, వాటిని ప్రభుత్వం ఎంక్వయిరీ చేయించటము జరిగింది. అయితే, ఆ ఎంక్వయిరీకి సంబంధించి ఫైనల్ రిపోర్టు మన ముందు పెట్టబడింది ముఖ్యమంత్రిగారు చెప్పటం జరిగింది. కాని ఇటువంటి రిపోర్టు ఇంతవరకు మా ముందు పెట్టలేదు.....

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : స్పీకరుగారు "సభ్యులైన వరైనా ఎంక్వయిరీ ఉన్నదా ?" అన్నారు. నేను చెప్పాను.

శ్రీ పి. సుందరయ్య : నేనంటున్నాను, ఒక గౌరవసభ్యునిపైన ఎంక్వయిరీజరిపే అధికారం గవర్నమెంటుకు లేదు. వాటిని మాపుచేసి కమిటీకి పంపించటం. వారు విచారణచేయటం జరుగుతుంది. "ఈసభ్యులు యీవిధంగా కార్యకలాపాలు సాగించారా లేదా, ప్రవర్తించారా లేదనిగాని, లేదా, ప్రవర్తించలేదనిగాని యీ మాపుచేసిన కమిటీ విచారించాలి. వారి మెంటరీ వాల్ప్రవాయం ప్రకారం, గవర్నమెంటు తరపున మేము విచారించేదానికి వీల్లు లేదు. సభ్యులు వారు

చేసిన పనులకు, బయట ప్రాసిక్యూట్ చేయవచ్చునుగాని, ... సభ ... మెదు చేసిన స్టేట్‌మెంట్‌కు గవర్నమెంట్ బయట ఎంక్వయిరీచేసి, మంచైన యాక్షన్ తీసుకొనే సమస్యలేదు.

శ్రీ యన్. సంజీవరెడ్డి : హౌస్ కమిటీకి రిఫర్ చేయవచ్చును

శ్రీ పి. సుందరయ్య : అసలుసమస్య అదికాదు. ముఖ్యమంత్రిగారు గత శాసనసభలో రత్నసభాపతిగారిమీద ... పర్సనల్ ఎలిగేషన్స్ చేశారని; అప్పుడు వారు (రత్నసభాపతిగారు) ఇక్కడలేరని, అందుచేత మంత్రి గారు చేసిన పర్సనల్ ఎలిగేషన్స్‌కు వారు సమాధానం చెప్పటానికి అవకాశం ఇవ్వమని అడుగుతున్నారు. ఆ విధంగా personal explanation ఇవ్వటానికి సభ్యులకు లభికారం ఉన్నది; అవిధంగా వారికి హక్కున్నది. వాయి స్టేట్‌మెంట్ చేస్తారు. జనరల్‌గా పార్లమెంటరీ సాంప్రదాయం ఎమిటంటే,—ఒకసభ్యునిపైన ఏవైనా ఎలిగేషన్స్‌వస్తే, శాసనసభలో ఆ సభ్యుడు "అవునో, కాదనో" స్టేట్‌మెంట్ ఇవ్వటం, దానిని జనరల్‌గా accept చేయటం జరుగుతుందనుకోండి. కొన్ని ఆరోపణలు ఒక మెంబరుపైన చేసినపుడు, ఆ మెంబరు (అప్పుడు) శాసనసభలో లేకపోవచ్చును. ఆ విధంగా ఆ ఆరోపణలు చేస్తారని వారు అనుకోకుండా పోవచ్చును. దానిమీద personal explanations ఇవ్వటానికి పార్లమెంటరీ సంప్రదాయం ప్రకారంగా ఆ సభ్యునికి హక్కుఉంది అనుకున్న, ... రత్నసభాపతిగారికి ఆ అవకాశం ఇవ్వవలసిఉంటుంది. ఆ అవకాశం ఎప్పుడు ఇవ్వాలనేది మీరు ఆలోచించండి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అధ్యక్షా, మీరు అవకాశం యివ్వండి. నాకేమీ అభ్యంతరం లేదు. I do not want to go into the case further. I will get better information. ఆరకా భాష చరిత్ర వరకంగా వచ్చింది. ఆ కేసులో ఏమున్నది, ఎట్లా సంబంధం ఉన్నది అదంతా తెప్పిస్తాను. 10 రోజులు time యివ్వండి. I want to place full facts before this House. Therefore give me time.

Sri K. Brahmanando Reddy : This matter raises grave issues and I would request you to consider all the pros and cons before giving a ruling.

శ్రీ పి. సుందరయ్య : ఆ grave issues ఏమిటో House ముందు ఉంచితే మేము మరి ఆలోచిస్తాము. Grave issues వచ్చాయి అంటే దానిలో ఏమి ఉంది ? House దృష్టికి ఆ grave issues వస్తాయి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : ... wrong ... పిర్యాదు చేసుకున్నారు. మేము ... allegations ... వెళ్ళటానికి ...

He is under the impression that we made the allegations. It is not that we made the allegations against him. The allegations made by the Member were enquired into by an Officer along with him.

వారు చేసిన allegation ను 'యిది చాల serious allegation, జాగ్రత్త' అని స్పీకరుగారు warn చేశారు. Even in the House, when he was making the wild allegation, 'జాగ్రత్త. నీవు చాల wild allegation చేస్తున్నావు' అని స్పీకరుగారు చెప్పారు. He was told that he would have to stand by it అక్కడనే నేను announce చేశాను Revenue Board Member ను తీసుకుపొండి, దయచేసి మీరు enquiry చేయించండి అని. 3, 4 రోజులు వారిని పంపించాను వారి report కూడ నేను చదివాను. I never made any allegation against any member వారు, వీరు పోయి enquiry చేసుకువచ్చిన report నాకు ఆ revenue member గారి నుంచి వచ్చింది. I placed it. I gave the information to the House. అంతేగాని నేను ఎవరిపైన allegation చేయలేదు. The allegation was from the other side

శ్రీ వి. రత్నసభాపతి :. అధ్యక్షా, మొన్న సమావేశంలో ఈ విషయం ప్రస్తావనవచ్చింది. ఆరోజున అందరు ఒప్పుకున్నారు. మీరు ఒప్పుకున్నారు. ముఖ్యమంత్రిగారు, opposition వారు అందరూ కూడ నాకు అవకాశం యివ్వడానికి ఒప్పుకున్నారు. అటువంటప్పుడు మళ్ళీ దీనిపైన యింత discussion ఎందుకు జరగాల్సివచ్చిందో నాకు అర్థంకావడంలేదు.

శ్రీ ఎన్. పంజీవరెడ్డి :. I never accepted. ఊరికనే యిలాంటి information House ముందు యిస్తే ఎలా ? I don't think, it was ever asked. I never gave him. వారు నన్ను ఎప్పుడూ అడగలేదు.

శ్రీ వి. రత్నసభాపతి :. అసెంబ్లీలో మళ్ళీ అవకాశం ఇవ్వాలన్న ప్రస్తావన వచ్చింది. ఆ రోజున అందరు ఒప్పుకున్నారు. ఇవ్వకూడదన్న ప్రశ్నే రాలేదు. ఆరోజు పెద్దారెడ్డిగారు, భూమి నారాయణరెడ్డిగారు అడిగారు. ఆ proceedings మాత్రమే వెలువడింది. ఆరోజు ఖచ్చితంగా ఒప్పుకున్నారు. మళ్ళీ దాచిన discussion ఎందుకు ?

Mr. Speaker : I shall go through the proceedings. I feel that the hon. Member....

శ్రీ వి. రత్నసభాపతి :. గత సమావేశంలో....

మిస్టర్ స్పీకర్ : Serious గా మీ మీద వేసుకోవాల్సి వచ్చింది. నాకు ఇష్టంలేదు. Report ను గురించి మళ్ళీ అదంతా చెప్పి అది అవసరం, లేదా అని

అవసరంలేదు. మీ మీద చేసినటువంటి personal allegation గురించి మాత్రం explain చేయడానికి అవకాశం అవసరమా ? అటువంటిది ఏదైనా ఉన్నదా ? అదేది నేను ఆ record చదివి ఎల్లుండి చెపుతాను. I shall only give time to explain yourself. తక్కినది ఏదో మీరు చెప్పారు, వారు record చేశారు. అది అయిపోయింది. Officer లు ఏమిచేయలేదు అన్నారు. మీ కెమీ Officers చేశారని case పెట్టడం లేదు. మీ మీద వారు case పెట్టడం లేదు. అది నేను ఎల్లుండి చెపుతాను. That is all

ANNOUNCEMENT RE :
Change in party position

Mr. Speaker : I have received the following letter from Sri Raja Veerabasava Chikka Rayal, Raja of Punganur :

"I have joined the Congress Legislature Party and, therefore, I may be allotted a seat on the Treasury Benches."

He will be allotted a seat on the Treasury Benches.

ADJOURNMENT MOTION RE:
The high-handed behaviour of the Circle Inspector of Police, Suryapet, Nalgonda District

Mr. Speaker : I have received notice of the following adjournment motion from Smt. A. Kamaladevi and Sri G. Yellamanda Reddy :

"We herewith give notice to move a motion to adjourn the House to discuss a matter of urgent public importance viz.

"The high-handed behaviour of the former Sub-Inspector of Police (present Circle Inspector), Suryapet, Nalgonda District, who, with a batch of ten constables raided the house of Sri B. Narasimha Reddy, M.L.A. in his own village, Kariyirala in Suryapet Taluk on 12-4-59 at 8 p.m. and beat the inhabitants and created havoc."

When will the hon. Chief Minister give information on this ?

Sri N. Sanjeeva Reddy : If you give me three or four days' time, I shall get the information.

Mr. Speaker : I shall post it to the 10th August 1959.

CALLING ATTENTION TO MATTERS OF PUBLIC IMPORTANCE RE :

high-handed behaviour of the Police Circle Inspector of Mulug Taluk, Warangal District

Mr Speaker : I have received notice of the following motion under Rule 74 of the Assembly Rules from Sri S.V.K. Prasad and Sri S. Rajeswara Rao :

"We want to draw the attention of the hon. Home Minister to the high-handed and illegal activities of the Circle Inspector of Mulug, Warangal District, viz. Chandramouleswar Rao, by his help to those evicting tenents in Ghanpur, by hand-cuffing important leaders of Mulug Taluk Communist Party and parading them in this condition before the landlords, by openly propagating on behalf of the landlords against Communist Party Leaders and M L.As."

The motion is posted to the 7th August 1959.

Distribution of agricultural loans to the tune of Rs. 16 lakhs to the Ryots of Guntur District.

Mr. Speaker : I have received the following motion under Rule 74 of the Assembly Rules from Sri B. V. Sivaiah and Sri Kolla Ramaiah :

"We would like to draw the attention of the hon. Minister for Agriculture to the following matter of urgent public importance, with your kind permission :

"The Government (State) have allotted Rs. 16 lakhs for distribution as agricultural loans to the ryots in Guntur District for this year. The season for application of manures has already been commenced. An amount of about Rs. 8 lakhs was sanctioned by the District Agricultural Authorities by 25-7-59 from the commencement of the season, for the purchase of chemical fertilisers. These loans have to be disbursed only in the shape of fertilisers. The District Co-operative Marketing

Society, Guntur is the Chief Distributing Agency of the chemical fertilisers. The District Co-operative Marketing Society is flatly refusing to supply the chemical fertilisers to the loanees by honouring the loans sanctioned by the District Agricultural authorities. The Society is selling the fertilisers through their agencies by way of cash sales. Thus the needy ryots, who are in distress are put to much inconvenience and hardship. When this matter was brought to the notice of the District Agricultural authorities, they expressed their helplessness in securing the fertilisers to the loanees. Thus almost all loanees are in wilderness to get the fertilisers in the right time. It was reported that the District Agricultural Authorities were able to disburse an amount of Rs. 80,000 only out of an allotment of Rs. 16 lakhs by 24-7-59.

Hence the need for calling the attention of the hon. Minister for Agriculture to this matter of urgent public importance and to urge upon the hon. Minister to give immediate orders to the District Co-operative Marketting Society, Guntur to honour the loans sanctioned by the District Agricultural Authorities and to distribute 80% of the chemical fertilisers alloted to them to the loanees till the entire loan is disbursed.'

The motion is posted to the 10th August 1919.

MOTION RE:
Extension of time for presentation of the report of the Regional Committee on the Panchayat Samithis and Zilla Parishads Bill, 1959.

Sri K. Brahmananda Reddy : Sir, I move that the time for presentation of the report of the Regional Committee on Panchayat Samithis and Zilla Parishads Bill, 1959 be extended up to 5th August, 1959.

Mr. Speaker : Motion moved.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి. మొట్టమొదట సభవారు 31 వ తేదీ వరకు time యిచ్చారు. 31 వ తేదీన general discussion మొదలుపెట్టారు. తరువాత clause by clause తీసుకుంటామని మరుసటిరోజు (1-8-59) వాయిదా వేశారు. సెందవతేది ఆదివారము అయివందున, ఇవాళ సౌకర్యమున్నులు

చాలమంది ప్రక్క నేవున్న తమ స్వంతగ్రామములకు వెళ్ళినట్లుగావుంది. అందుచేత ఆరోజున 'కోరం' లేకపోయింది. ఇవ్వాళ మళ్ళీ 4 గంటలకు సమావేశం జరుగుతున్నది బహుశః యివాళ యిది పూర్తి అవుతుందనుకుంటాను. ఎందుకైనా మంచిదని యింకొకరోజు అదనంగా 5th వరకు time యివ్వాలని ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ · తిరిగి ఎప్పుడు take up చేస్తామంటారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి · ఇవాళ 3rd. బహుశః యివాళ అయిపోవచ్చును. అందువలన 5th కు మొదలుపెట్టడానికి అవకాశముంటుంది.

శ్రీ పల్లెలమట్టి వెంకటేశ్వర్లు (నందిగామ): అధ్యక్షా, వారు move చేసిన motion, రీజినల్ కమిటీ తరపున యిక్కడ report submit చేయడానికి time extend చేయడానికిమాత్రమే సంబంధించినది. Consideration కు కూడ అ మేరకే పరిమితమై వుంటార్థనుకుంటాము. అయితే ఎప్పుడు తీసుకోవాలి Business Advisory Committee? యీ మొదలైన విషయాలు తరువాత వస్తాయి.

మిస్టర్ స్పీకర్ : నేను announce చేయడం కొరకు వారిని అడిగాను. మీకు work వుండాలిగామరి? అందుకని ఎప్పుడు తీసుకుందామని general గా అడుగుతున్నాను. అంత కంటే మరేమీలేదు. వీలైనప్పుడు present చేస్తారు.

శ్రీ జి. ఎల్లమంచారెడ్డి (కవిగిరి): Regional Committee తన రిపోర్టును యివ్వాళ present చేయవలసివున్నది. ఎందువలన అవస్యం అయిందో మంత్రిగారు చెప్పలేదు. ఆబిజినాస్ మన్ని, 'కోరం' కదని, ఏమో చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : అదంతా చెప్పలేదు అవసరంలేదు. మంత్రిగారు time అడిగారు మీరు ఇష్టపడుతున్నారా? (interruption) అన్నారు.

శ్రీ జి. ఎల్లమంచారెడ్డి : అధ్యక్షా, మీరు చెప్పింది నిజమే. కానీ ఇక్కడ ప్రభుత్వం యొక్క బాధ్యత ఏమిటి? అనే ప్రశ్న వేస్తుంది. కేవలం ఆదివారం అవడంవలన అనేదో మంత్రిగారు చెప్పారు. అసలు అంతా పోయారు ఆయ్యాకనా? ప్రభుత్వం ఆనివయ్యమై కార్యాన్ని తీసుకుంటారా? అంటే ఈ బిల్లు నిష్ప్రయోజనంగా తీసుకురావడానికి మనం ప్రయత్నం చేస్తున్నది? అవేమీ చూడకుండా ఇలా అంటే ఎలా?

ఖాంత సంశయాస్పదంగా వున్నది. ఈ విషయాన్ని నేను మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : మెజారిటీ పార్టీ అయిన ప్రభుత్వ సభ్యులు హాజరు అయ్యారా? మనం Business Advisory Committee లో Leader of the House యొక్క అనుమతితో—వారు ఒప్పుకున్న తరువాతనే—యీ రీజనల్ కమిటీ proceedings ఫలానప్పుడు పూర్తికావాలని business fix చేసుకున్నాము. అది పూర్తి అయే బాధ్యత, రీజనల్ కమిటీ సమావేశం జరిగే బాధ్యత ప్రభుత్వపార్టీమీద వుందా, లేదా?

Sri N. Sanjeeva Reddy : Mr. Speaker, Sir !.....

Sri Pillalamarri Venkateswarulu : I am on my legs, Sir.

Mr. Speaker : Yes. You are on your legs.
(Laughter)

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఆ బాధ్యత అంతా ప్రభుత్వం మీదనే వున్నది.

మిస్టర్ స్పీకర్ : అదంతా యిప్పుడు irrelevant. Pass అయిపోయింది. Now we shall go to the next subject. Flood situation మీద 2 గంటలు చర్చ వుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : On a point of order, Sir. మీరు [illegible] House యొక్క Business కు సంబంధించిన వివరాలు తెలిపారు. మనమంతా అప్పుడు fix చేసిన Business ప్రకారం వస్తున్నాము. అనిదంగా fix చేసిన Business ను మార్చడానికి ఒక procedure వుంది. ఆర్డర్ 42 నుండి 44 వరకు వున్న రూల్స్‌లో వుంది. అప్పుడు ఆ వేమి గమనించకుండా మామూలు notice ఇచ్చి చేశారు. Business of the House మాదిరిగా, మనం 42 నుండి 44 వరకు వున్న రూల్స్‌ను follow అవకుండా, ఏ procedure follow అవలేదు. Business Advisory Committee లో నిర్ణయించబడిన అంశాలు prepare అయివున్నాయి. ఇప్పుడేమో ఆకస్మికంగా flood situation తీసుకువచ్చారు. Retirement lave తీసుకువచ్చారు. అలాగే [illegible] amendments వచ్చినప్పుడు, మీరు practicalగా చూచి difficulties రాకుండా [illegible]

తీసుకున్నట్లయితే, ఆది నిర్మాణాత్మకమైన సూచనలుచేసే ప్రతిపక్షము amendments పంపించడానికి అవకాశములేకుండా చేయడమే జరుగుతుంది.

Flood situation కు సంబంధించి మేము తెప్పించుకోవలసిన రిపోర్టులు చాల వున్నాయి. అందువలన Flood situation సమస్య యిప్పట్లో తీసుకొనడానికి వీలులేదు. ఒకవేళ ఈరోజున business ఏమీలేదు అంటే అందుకు మాఖాధ్యత ఏమీలేదు ఖాధ్యతఅంతా ప్రభుత్వానిదే Business లేకపోతే యింకేమైనా చేయండీగాని, ఏదోఒకటి agenda లోకి తీసుకుంటామంటే—అది సరియైన పద్ధతికాదని మనవి చేస్తున్నాము. మనం తయారుచేసుకున్న రూల్సు వున్నవి. రూల్ నెం 44 లో ఈవిధంగావుంది. **No variation in the allocation of time order shall be made except on the request of the Leader of the House who shall notify to the House that there was general agreement for such variation which shall be enforced by the Speaker after taking the sense of the House.** ఇది దీంట్లోవున్న విషయం. మన Leader of the House ఈ కారణాలవలన మార్పుతెచ్చామని చెప్పలేదు. కనుక యిదివరకు Notice ల ప్రకారమే యీవాటి Business వుంటుంది. ఈరకంగా business ను మార్చడం సరియైన పద్ధతికాదు. అందువలన—**I request you to stick to the old order which yourself has accepted.**

శ్రీ ఎన్. వరకీవరెడ్డి : **Mr. Speaker, Sir,** ఇదంతా అక్కడ **Regional Committee** లో **pass** కావడము, కాకపోవడమా అనేదానిలో మేమేమి **interest** తీసుకోవడంలేదు. **Government has nothing to do with it. It is a separately constituted Committee. The Chief Minister is not a member of that Committee. I am not taking part in the Regional Committee Proceedings.** ఏమీ సంబంధంలేదు. అక్కడ ఏదో జరిగినా ఆ ఆధారంతో ప్రభుత్వం నెత్తిన వారు వాళ్ళకు చెయ్యడం **consult** చేయడానికి వీలులేదు. రోషవలనవల్ల చర్చించిన విధంగా—ఉద్ధాండాలూ మాపై నే. ఎక్కడ, ఏమిలోపం జరిగినా మాపైనుంచి చొరబడి చూశాకు. అవసరమండి దినిపైన వేస్తున్నారు. ఇవన్నీ జరిగాయి. ఆక్కడ పరిచేసుకుందామని వచ్చాము. మీరు చేద్దామంటే చేద్దాం. లేదు—యీరోజున holiday పుచ్చుకుందామంటే—అందరం పుచ్చుకుందాం. మాకు ఆక్షేపణ ఏమీలేదు.

I am not trying to force anything on the House. If the Leader of the Opposition also agrees we shall proceed with the work. If you say that we shall have

a holiday for to-day, I entirely agree with you. Let the Leader of the opposition say something. I am prepared to accept it.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఇప్పుడు బిల్లుమీద చర్చ సాగించడం కష్టం అవుతుంది, ఆకస్మికంగా రావడంవలన ఈవాడు Flood situation వరకు మాత్రం చర్చించవచ్చు. Flood situation కు సంబంధించి ఆయా నియోజక వర్గాల మెంబర్సుకు కొన్ని రిపోర్టులు యిదివరకే అంది వుండవచ్చును. ఇక యిప్పుడు రిపోర్టులు తెప్పించుకోవడానికి అవకాశం లేదు. ప్రభుత్వంగనుక ఈ 'ప్రవాహ సమస్య'కు సంబంధించి ఒక statement యివ్వగలిగితే యిప్పుడు యిది తీసుకుందాము. ఆకస్మికంగా రావడంవలన మాకు అవకాశం లేక పోయింది అని మాత్రం ప్రభుత్వం చెప్పడానికి వీలు లేదు. ప్రభుత్వం అందుకు తయారయితే సభ్యులు చర్చలో పాల్గొంటారు. బిల్లుమాత్రం ఈ రోజున తీసుకోకండి. వాటిని మీరు రేపటికో, ఎల్లుండికో వాయిదా వేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : సరే. ఇవాళ Flood situation మీద రెండు గంటల చర్చ ప్రారంభం చేద్దాం Bills కేవు తీసుకుందాము. సభ్యులు తాము యివ్వ దలచే సవరణలు రేపు సాయంకాలం 5 గంటలలోపల అందజేయవలసిందిగా తెలుపుతున్నాను.

శ్రీ జి. ఎల్లమ్మందారెడ్డి : రేపు ఉదయం 8 గంటలవరకు సమయం యిస్తే బాగుంటుంది. రాత్రికి మేము study చేయవలసి వుంటుంది.

మిస్టర్ స్పీకర్ : రేపు యిచ్చినా ఫరవాలేదు. సభ్యులందరికీ distribute చేయవలసి వుంటుందని ఆ విధంగా చెప్పాను. గౌరవనీయులయిన దేవిమ్మా మంత్రిగారు ప్రవాహసమస్య మీద ఒక Statement చేయండి. తరువాత సభ్యులు discuss చేస్తారు.

శ్రీమతి సి. జయమ్మరాజు (ఆత్మకూర్) : Report copies సభ్యులకు distribute చేసే అవకాశం వుందా ?

Mr. Speaker : The question is :

That the time for presentation of the report of the Regional Committee on Panchayat Samithis and Zilla Parishads Bill, 1959 be extended up to 5th August, 1959.

The motion was adopted.

Mr. Speaker : Now we go to the next subject viz., flood situation.

DISCUSSION ON THE FLOOD SITUATION

రెవిన్యూమంత్రి (శ్రీ కె. వి. రంగారెడ్డి) : అధ్యక్షా, గత మాసము 22 వ తేదీనాటి రాత్రి అధికవృష్టివలన, బుడమేరు, ఎఱ్ఱకాల్వ, ఎనమదుఱ్ఱు, తమ్మిలేరు నదులు ఒకేసమయమందు ఉప్పొంగడమువలన అనేక చెరువులు, కాల్వలు తెగి అనేక గ్రామాలకు, భూములకు, రోడ్లకు అధికనష్టము కలిగినది. మొత్తం ఎనిమిది తాలూకాలలో యీవిధమైన నష్టము కలిగినది. అవి—తణుకు, కొవ్వూరు, ఏలూరు, తాడేపల్లిగూడెం, నరసాపురం, భీమవరం, రాజమండ్రి, కైకలూరు తాలూకాలు. చివరితాలూకా కృష్ణాజిల్లాలోనిది. తక్కినవి West Godavari లోనివి. ఈ ఎనిమిది తాలూకాలలో అనేక గ్రామాములకు నష్టం కలిగినది అన్ని జిల్లాలలో మొత్తం 116 గ్రామాములకు నష్టం కలిగినది. విజయవాడ తాలూకాలో 7 గ్రామాలకు నష్టం కలిగినది. కైకలూరు తాలూకాలో మాత్రం ఎన్నిగ్రామాలకు నష్టం కలిగిందో సంఖ్య తెలియలేదు. నేను కైకలూరు తాలూకాకు వెళ్ళి కొన్ని గ్రామాలు చూశాను. అక్కడి భూములన్నీ తిరిగిచూశాను. కమ్మ, గడ్డితో కప్పి వేయబడిన ఇండ్లు, 7,051 వరకు నష్టమైనవి. పెంకుటిళ్ళు 400 వరకు నష్టమైనవి.

భూములు 29, 30 తేదీలలో నేను జిల్లాలలో వుండగా, సేవ్యం చేస్తున్న భూములు 84,118 ఎకరాలవరకు మునిగిపోయినట్లుగా వాకు రిపోర్టులు వచ్చినవి. రిపోర్టులు రానివాటిని అంచనా వేసి మాస్తే దాదాపు ఒక లక్ష ఎకరాలవరకు నష్టమైపోయినట్లుగా తెలుస్తున్నది. చెరువులు తెగినవి, కుంటలు తెగినవి, అనేక రోడ్లుకూడ తెగినవి. మైనర్ ఇరిగేషన్ చెరువులు మొత్తం 180 వరకు తెగిపోయినవి. నీడదపోలు, ఏలూరు మధ్య ఒకచోట రైల్వేలైను తెగిపోయింది. మనుష్యులకుమాత్రం ఎవరికీ నష్టం కలుగలేదు. 80 ఎడ్లు జనభడలేదు. అవి చనిపోయినట్లుగాని, మరొకవిధంగా గాని వాటిలు రాలేదు. మొత్తమ్మీద వాటి యజమానులకి మాత్రం అవి దొరకలేదు. నీళ్ళువచ్చిన మొదట్లో వాటికి పెద్దమైనంత వ్యవధగా తీయుంచివేయడానికి కలెక్టరుగారు మంచి ప్రయత్నాలు చేశారు. వరదలు వచ్చినవాటినుండి మనుషులనీ, పశువులనీ రక్షించడానికి ఉపక్రమించినప్పుడు మొదటనే కలెక్టరుగారు ఏర్పాటు చేశారు. చాలామట్టుకు గ్రామస్థుల సహాయమోతమున రుది జరుపబడినది. ఒక పెద్దమొత్తం కలెక్టరుగారు తమ discretion fund నుండి ఖర్చు చేశారు.

ఇంక రబ్బీలోలో ఏకమువేసిన తర్వాత జలం పొంగివచ్చి భూములను విడిచివేసినది. అందువలన కూడ నష్టము కలిగినది. కొన్నిచోట్ల ఇసుక మేటలు పడిన సందర్భాలలో, మునిగిపోయినది ఒక లక్ష ఎకరాలు అని తెలుస్తున్నది. అయితే ఇప్పుడు, ఎకరాలలో 80 వేల ఎకరాలకు మాత్రం ఏమి నష్టం

కలుగకుండా సామాన్యంగా (వరదలు లేనప్పటిపక్షి) పంటలు పండుతుందని నా అభిప్రాయం. మిగిలిన ఎకరాలలో పెద్దనష్టంతో పంట పండుతుంది. మొత్తంమీద 20 వేల ఎకరాలలో పంట పండకపోవచ్చునని తెలుస్తున్నది నీళ్ళు తొందరగా పోయినట్లయితే వీటిలో కొంతపంట పండవచ్చు నీళ్ళు చాలరోజులు నిలిచినట్లయితే 20, 25 వేల ఎకరాలకు నష్టము కలుగవచ్చు. నేను యీ గ్రామాదులన్నిచూసేప్పుడు నా వెంట అనేకమంది కాంగ్రెసు కార్యకర్తలు, M.L.A. లు, కమ్యూనిస్టు కార్యకర్తలు, ప్రజాసామాన్యంలో చాలమంది వున్నారు 'ఏమి కావాలి' అని నేను కోరితే వారు వీన్ని సూచనలు చేసినారు. ఆ సూచనల ప్రకారం నేను కలెక్టరుగారితో—'సాధ్యమైనంతవరకు మీకు ప్రభుత్వమునుండి అంగీకారం లభిస్తుందనే పుద్దేశంతో మీరు సహాయ కార్యక్రమాలను ప్రారంభించవలసినది. నేను హైదరాబాదుకుపోయి ఆర్డర్సు పంపిస్తాము' అని చెప్పాను.

కమ్యూనిస్టులు, కాంగ్రెసువారు, యిండిపెండెంట్ వారు చెలిబుచ్చిన అభిప్రాయాలు, కోరిన కోరికలను వేరువేరుగా తీసుకుని ఒక లిస్టు తయారుచేసి, వారు కోరిన కోర్కెలు యించుమించుగా అన్నీ తీర్చవలసినదిగా ముఖ్యమంత్రి గారి ఎదుట ఒక రిపోర్టు పెట్టినాను. ఆర్థికశాఖ మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు దానితో పరీక్షవించినారు. ఇవాళనే ఆర్డర్సు పంపబడుతున్నవి. వారు కోరిన కోర్కెలు, ప్రభుత్వం అంగీకరించిన విషయాలు ఏవో చెబితే నా మిత్రులకు సంతృప్తి కలుగుతుందని భావిస్తున్నాను. మొదటి విషయము - ఎన్ని యిండ్లు నష్టమైనవో - అవి పెంకుటిళ్ళు గాని, కమ్మలతో కప్పిన యిళ్ళుగాని - (7,081 కమ్మతో కప్పిన యిళ్ళు, 400 పెంకుటిళ్ళు) వారందరికీ యింటికి 80 రూపాయల చొప్పున గత సంవత్సరం ఏ విధంగా అయితే యిటువంటి సందర్భంలో ప్రభుత్వం యిచ్చిందో, అదే విధంగా ఇప్పుడూ యివ్వవలయునని ప్రభుత్వం అంగీకరించినది. అంతేగాక - పెంకుటిళ్ళు పోయినవారు యించా ఎక్కువ కావలయునంటే, ఐదువందల నుండి, వెయ్యి రూపాయల వరకు తక్కావి యివ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఆ విధంగా ఆర్డర్సు యిచ్చింది.

ఎక్కడయితే పంటలు పండకుండా పూర్తిగా నష్టము జరుగుతుందో, అక్కడ కిస్తులు మాఫీచేయుటకు ప్రభుత్వం అంగీకరించినది.

ఏ ప్రదేశంలో పంటలు నష్టమవుతాయో వారికి రెండవ పంటకు నీళ్ళు supply చేయుటకు ప్రభుత్వం అంగీకరించినది. కొన్ని స్థలాలలో వున్న నల్లాలు అప్పుడప్పుడు తెగిపోతుంటాయి, వాటిని తెగకుండా కట్టించవలసిందిగా కొంత నుండి కోరారు. ఆవిషయం ప్రభుత్వం ఇంజనీర్లకు తెలియజేసినది. అసంపూర్తిగా వున్న కొన్ని కాల్వలు విషయం తెలిసి వాటిని పూర్తిచేయవలసిందిగా కోరారు. తొందరగా proposal పంపవలసిందిగా యింజనీర్లకు ప్రభుత్వం. ఆ

proposal వచ్చిన తఱువాతనే ఆ కార్యక్రమాలను వెంటనే అమలుజరుపుటకు ఆర్డరు యిచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించింది.

కొందరు 'మాపంటలు వరదలవల్ల మునిగి పోయాయి, రేపో ఎల్లుండో తేలుతాయి; కొంతపంట పండుతుంది కాని అమోనియంసల్ఫేటు ఇస్తే మునిగి నందుకు నష్టంలేకుండా పండించుకుంటాము' అని అన్నారు. అందుకు కూడా ప్రభుత్వం అంగీకరించినది. భూములు మునిగినవారికి మనిషి ఒక్కింటికి రు. 50లు ఇవ్వవలెనని కోరారు ఇండ్ల విషయంలోను ఉచితభోజనాలు, పరిసారు మొద లైనవి ఇవ్వడానికి అంగీకరించారు. కాబట్టి రు 50 బు ఇచ్చే అవసరంలేదని ప్రభుత్వం అంగీకరించలేదు. 'సహకారసంఘాలు బాగా పనిచేయడంలేదు, మాకు ఇచ్చే సహాయం సహకారసంఘాలద్వారా ఇవ్వవద్దు, రివెన్యూ, వ్యవసాయ శాఖలద్వారా ఇవ్వండి' అని కోరారు. దానిని కూడా ప్రభుత్వం అంగీకరించింది. పోరంబోకులలోని తాడిచెట్ల కమ్మలు, రక్షెలు ఇవ్వాలని కోరారు. ఎండు తాడిచెట్ల కర్ర, ఆకులు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. వారు ఒక ఆక్షేపణచేసినారు 'సమీపంలోని గ్రామాలవారు ఉద్దేశపూర్వకంగా కాలువల కట్టలు తెగగొట్టినారు; అందువలన మా గ్రామం నష్టపడింది, వారు తెగగొట్టకుంటే నష్టం కలిగేది కాదు' అని. తెగగొట్టినమాట నిజమే. కాని వారి ఊరి మీదకు నీరు వస్తుంచే తమ ఊరు మునిగిపోతుందేమోనని తెగగొట్టారు కాని ఇతర గ్రామాలకు నష్టం కలిగించాలనే దురుద్దేశంతో తెగగొట్టలేదని వా విచారణలో స్పష్టపడింది. తమ ఆస్థిని రక్షించుకోవ డానికి ప్రతివారికి హక్కు కలదు. కనుక అందులో ఆక్షేపణలేదు. వారితో నేను ఆ విషయం చెప్పాను; వారూ అంగీకరించారు. ఏ ప్రదేశాలలో పంటలు నష్టపడ్డాయో ఆ ప్రదేశాలలో బీదవారికి కూలి దొరుకదు కనుక **relief** పను లేమైనా పెట్టవలసిందని వారు కోరారు. అందుకుకూడా ప్రభుత్వం అంగీకరించింది. మైనర్ ఇరిగేషన్ క్రింద తెగిపోయినవి బాగుచేయడానికి కలెక్టరు ఒక లక్షరూపాయిలు కావాలని అంచనావేసి అడిగారు. ఆ లక్షరూపా యిలు ఖర్చు అంగీకరించబడింది. పంటలు నష్టపోయిన ప్రదేశాలలో సాధ్య మైనంతవరకు రెండవ పంటకు నీళ్ళు ఇవ్వాలి. కొన్ని ప్రదేశాలలో పంటలు పూరా నష్టపోతాయి; కొన్నిచోట్ల కొంత భాగమే నష్టం అవుతుంది; కొన్ని చోట్ల నష్టవడవు. ఈ విషయం ఇదివరకే మనవిచేసాను. ఎంత భాగం నష్టమైనదీ ఇపుడు తెలియదుకాని పంటలు సిద్ధమైన తరువాత తెలుస్తుంది. పంటనుచూచి నాలుగణాల పంటకంటె ఎక్కువపండని చోట్ల శిస్తు ఫసీ ఇవ్వనక్కరలేదని నాలుగణాలకంటె ఎక్కువ పండినచోట్ల సగంశిస్తు వసూలు చేయవలసిందని ఇపుడే కలెక్టర్లకు ఆర్డర్లు ఇవ్వబడ్డవి. కాలువకట్టలు వగైరా తెగిపోయినవాటి ని వెంటనే బాగుచేయడం ప్రారంభించారు. నిన్ననే మాకు రిపోర్టులు

వచ్చాయి కాలువకట్టలు సంపూర్ణంగా బాగుచేయబడ్డాయని. గట్టిపడ్డాయని వరినారు నష్టపోయిన రైతులకు వరినారు సప్లై చేయాలని వ్రాశారు. ప్రజలు తమకు అక్కరలేదని చెప్పారు. ఒకటి, వరినారు దొరుకదు. దొరికినా మేము మరల నారుపోసి నాట్లపనిలో లేము. ఉన్నదానిని దక్కించుకోవాలికాని క్రొత్తగా వేసే అవకాశం లేదని అక్కడ ప్రజలు చెప్పారు. అయినప్పటికి వ్యవసాయ శాఖవారికి ఎక్కడెక్కడ నారు దొరికినా కోరినవారికి ఇవ్వవలసిందని అడ్డర్లు ఇచ్చి పంపించడం జరిగింది. కృష్ణాజిల్లా తాలూకాలవివరాలు తెలియజెప్పటికి, ఇదేవిధంగా పశ్చిమగోదావరి విజయవాడ తాలూకాలలో అమలు చేయబడాలని కృష్ణాగుంటూరు కలెక్టరుకు ఆర్డర్లు ఇవ్వబడ్డవి. వీటన్నింటిగురించి ఆర్డర్లు జారీ చేయబడ్డాయి. కాలువకట్టలు తయారయినాయి. చెరువులు, ఇతర మైనర్ ఎరిగేషన్ పనులు ఆర్డర్లు పోతున్నాయి. ఈ పనులన్ని ఆర్డర్లు పోకముందే ప్రారంభించి. ఆర్డర్లు పోయిన తరువాత పూర్తిచేయబడుతాయి. ఈ విధంగా ఎంతో అన్ని అవసరాలు కల్పించబడ్డాయి. అన్ని విధాలా సహాయం చేయబడింది. రైతు సర్చార్జి టికి రు. 50 లు సబ్సిడీ ఇవ్వాలనే ఒక్కటొకటిక తప్ప వారు ఎంతగా కోరినవన్నీ అంగీకరించబడ్డాయి. సత్వరంగానే వారి బాధలు నివారణ అవుతుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : తూర్పుగోదావరిజిల్లా ఉందా లిస్టులో ? లేదురదా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి : తూర్పుగోదావరిజిల్లా కేమీ నష్టం లేదుగదా.

మిస్టర్ స్పీకర్ : కృష్ణప్రక్కన గుంటూరు జిల్లాలో పశ్చిమనా నష్టం ఉందా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి. పశ్చిమగోదావరి జిల్లాలో అసలు తాలూకాలు. కృష్ణా జిల్లాలో రెండు తాలూకాలు తప్ప ఎక్కడా నష్టం లేదు.

మిస్టర్ స్పీకర్ : అందుపల్ల తూర్పుగోదావరి. గుంటూరు జిల్లాలకు చెందిన సభ్యులను ఈ సర్చలో మాట్లాడనివ్వదలచుకోలేదు. పశ్చిమగోదావరి. కృష్ణా జిల్లాలకు చెందిన సభ్యులనే మాట్లాడనిస్తాను. ఈవిషయమై చూపించు ఇచ్చాను. ఇక ఏమీ చెప్పకండి.

శ్రీమతి పి. అమ్మన్నరాజా : నాపేరు ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్ : ఇవ్వకపోయినా మీ పేరు వేసాను. మైగా మీరు lady member. You will claim special privileges. అందరితరపున 'నేనే'నంటారు.

శ్రీ ఎమ్. వి. ఎస్. కృష్ణారావు (కొత్తపేట) : తూర్పుగోదావరిజిల్లాలో కూడా వరదలు వచ్చాయి. ఈ విషయం కూడా ఎందుకో చేర్చకూడదూ ?

మిస్టర్ స్పీకర్ : ఇందులో రాదు. allow చేయను.

శ్రీ జి నరసింహమూర్తి (అమలాపురం-జనరల్) ప్రభుత్వం వద్ద సమాచారం లేకపోవచ్చును. కాని తూర్పుగోదావరిజిల్లాలో కూడా వరదలు వచ్చాయి. నష్టం కలిగింది ఈ వివరాలను ప్రభుత్వదృష్టికి తెచ్చేందుకైనా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ : ఇవ్వదలచుకోలేదు.

శ్రీ ఎన్ శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం-రిజర్వుడ్) : ఈ చర్చలో పశ్చిమగోదావరిజిల్లాలో ఇరిగేషన్‌కు సంబంధించిన విషయాలు చాలావస్తాయి. ఇరిగేషన్ మంత్రిగారు కూడా చర్చ సమయంలో ఉండేటట్లు చూడాలని కోరుతున్నాను

శ్రీ పి హెచ్. యస్. ఆర్. పి హెచ్. వి. పి మూర్తిరాజు (పెంటపాడు) అధ్యక్షా, 22 వ తారీఖు రాత్రి సుమారు 20" వర్షము. క్షీరవడమువల్ల పశ్చిమ గోదావరి జిల్లాలో ఉధృతముగా వరదలు వచ్చి అనేక గ్రామాలు చాలా నష్ట పడినవి ఏలూరు తాలూకాలో 80 గ్రామాలు, తాడేపల్లిగూడెం తాలూకాలో 50 గ్రామాలు, భీమవరము తాలూకాలో 50 గ్రామాలు, తణుకు తాలూకాలో 20 గ్రామాలు, కొవ్వూరు తాలూకాలో 10 గ్రామాలు, నరసాపురము, తాలూకాలో 10 గ్రామాలు సుమారు 170 గ్రామాలలో సుమారు ఒక లక్ష వది వేల ఎకరాల వరకు భూమి మునిగిపోయినది దీనివల్ల నష్టపడిన ధాన్యము విలువ 8 కోట్ల రూపాయలవరకు ఉంటుంది. ఇండ్లు పైగా రా సామానులు నష్ట పడిన వాటి విలువ సుమారుగా రెండు కోట్ల రూపాయ లుంటుంది. రోడ్లకు కలిగిన నష్టం కోటి రూపాయలవరకూ ఉంటుంది. దీనికి చేపట్టిన చర్యలు వెంటనే తీసుకోవలసిన అవసరముంది. రెవిన్యూ మంత్రిగారు అన్ని విషయాలు సాకల్యముగా చెప్పారు. కొల్లేరు ప్రాంతంలో జరిగిన నష్టంగురించి వివరంగా చెప్పడానికి సైము చాలదు. కాని ఉన్న కొద్ది సైములోనే కొద్దిగా చెబుతాను. ఉండి తాలూకాలో దువ్వ, అత్తిలి, కొమ్మిరు వగైరా గ్రామాలు, కొవ్వూరు తాలూకాలో తింగవరం, తాళ్ళపాలెం వగైరా గ్రామాలు, తాడేపల్లిగూడెం తాలూకాలో ఆకివీడు, కేళవరం, రావిపాడు, రావిపర్రు, నారాయణపురం, ఉంగుటూరు వగైరా గ్రామాలు, పటారు తాలూకాలో ఏలూరు, చాటపర్రు, కైకరం, పూళ్ళ, భీమడోలు వగైరా గ్రామాలు, నరసాపురం తాలూకాలో కొప్పర్రు, చేతపూడి వగైరా గ్రామాలు, భీమవరం తాలూకాలో భీమవరం, గుణుపూడి, ఎండగండి వగైరా గ్రామాలు, తాడేరు ఎనమదుర్రు వగైరా గ్రామాలకు నష్టం కలిగింది. ఈ గ్రామాలకు చేపట్టిన relief గురించి చాళ వరకు మంత్రిగారు చెప్పారు. అది సరిపోదు. 80 రూపాయల చొప్పున ఇస్తే

అధమను మూడు లక్షల రూపాయల వరకు ఉంటే నేగాని సరిపోదు. చెరువుల మరమ్మత్తులకు ఒక లక్ష రూపాయలు మంజూరుచేశారు. పది లక్షల రూపాయలు అయితేగాని సరిపోదు. ఇక్కు కట్టుకునే నిమిత్తం loans కోసము సుమారు 20 లక్షల రూపాయలైనా కావాలి. ఇవికాక loans, పన్నులు వగైరా అన్నీ 1960 వ సంవత్సరం జూన్ నెలవరకు postpone చేయవలసిన అవసరముంది. పంచాయతీ బోర్డు రోడ్లు చాలవరకు పోయాయి. వీటికి full grants 10 లక్షల రూపాయలు, జిల్లా బోర్డు రోడ్లకు 20 లక్షల రూపాయలు, పైవేట్ రోడ్లకు 30 లక్షల రూపాయలు, మొత్తంమీద 60 లక్షల రూపాయలు యిస్తేనేగాని పూర్తయేటట్లు కనపడదము లేదు. దీనికి కావలసిన చర్యలు వెంటనే తీసుకుంటారని ఆశిస్తున్నాము. పశ్చిమ గోదావరి జిల్లాలో మురుగు కాలువలు మరమ్మతు తగినంతలేక వర్షములు పెచ్చినప్పుడల్లా వరదలు వచ్చి నష్టము సంభవిస్తున్నది. పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు 20—30 మురుగు కాలువలు తవ్వవలసినవి ఉన్నాయి. ఈసంవత్సరం అధమం 50 లక్షల రూపాయలైనా యిచ్చి మురుగు కాలువలు త్రవ్వించవలెనని కోరుచున్నాను. పశ్చిమ గోదావరిజిల్లాలో ప్రతిసంవత్సరము భరద్రవల్ల 5-6 కోట్ల రూపాయలు నష్టం కలుగుతున్నది కాబట్టి మురుగుకాలువల గురించి చర్యలు తీసుకోవలసిన అవసరంఉంది. మురుగుకాలువల పెద్దలు ప్రాంతాల వివరాలు చెప్పాలంటే అధ్యక్షులవారు యిచ్చిన వ్యవధిచాలదు. కొల్లేరు ప్రాంతాలలో మురుగువచ్చినప్పుడు చదువుకునే పిల్లలకు తిండికూడా లేకుండా ఉంది. వీనికి రూఢుకి రాలేక పోవున్నాది. చాలిక ఉచితంగా ఏదో పథకాయాలు ఏర్పాటు చేయడము చాలా అవసరము. ఉపాధ్యాయులుఉన్న చోటాకుయిళ్ళు వసతిసదుపాయాలు ఏర్పాటుచేయాలి. ప్రస్తుతము ఉపాధ్యాయులకు quarters కట్టడానికి ఏర్పాటుచేయగా మిగిలిన ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వమువారు స్త్రీలకు (lady teachers) యిళ్ళు కట్టడానికి గ్రాంటు యిస్తున్నారు. అదేవిధంగా పురుషులకుకూడా మిగిలిన ప్రాంతాలలో యిచ్చినట్లయితే అవసరమున్నది. ఇక, మురుగు కాలువలన్ని కట్టే బాధ్యత ఆయా ప్రాంతాలలో మురుగుకాలువకు engineers పర్యవేక్షణ చేయాలి. వీటిని మించి రిజర్వు పెట్టి ప్రతిపాదించులకు యిస్తూంటారు. కొన్నిచోట్ల చూస్తే పెద్దగా పనిచేయడానికి అవకాశ ముంటుంది. వీటిలో చిన్న చిన్న వాటిని వెంటనే ప్రారంభించే పనులను అవసరమైతే ఇంజనీర్ చర్య తీసుకోవాలి. 60 లక్షల రూపాయలు అయితే వెంటనే మిగతా పనులు చూడాలి. ఎక్కడెక్కడ diversion స్కీములు తయారు చేసారో అక్కడ Reservoir పనులు కాకపోయినా ప్రారంభించి multi-purpose పనులుగా కట్టడానికి ప్రయత్నాలు చేయాలి. ఈ ప్రాంతాల ప్రజలు ప్రభుత్వానికి ఎంతో సహకారం యిస్తున్నారు. కొల్లేరులో

ధాన్యం మునిగిపోకుండా పడవలు పోవడానికి ఏర్పాట్లు చేయాలి. వ్యవసాయములో రెండవపంటకు permanent zone యివ్వడానికి సహాయం చేయడము, కాతులుగాని పందులుగాని పెంచడానికి ఏర్పాట్లుచేసి సుంపు ప్రాంతాలవారికి వృత్తులు కల్పించాలి వర్షాకాలములో అక్కడున్న ప్రజలకు ఏ సహాకారమూ లేదు ఈంటి చేసుకుందామంటే వీలులేక యితర స్థలములకు వెళ్ళిపోవలసి వస్తున్నది. Birds sanctuary పెట్టడానికికూడా అవకాశ మున్నదని ఆస్క్రిములో చెప్పాము. దానికి సరియైనచర్యలు తీసుకోవాలి కావలసిన relief measures చెంటనే ఏర్పాటుచేస్తారని ఆశిస్తున్నాను స్క్రిములను విచారణ చేసేటప్పుడు P. W. D. వేరే Irrigation వేరే, ఇంకో Department వేరే, separate గా విచారణ చేయడము జరుగుచున్నది దానివల్ల ఉప యోగములేదు. అన్ని Departments కలవాలి. స్థానికంగాఉన్న non-officials యొక్క సలహాలను తీసుకొని combined schemes తయారుచేస్తే ఉపయోగం ఉంటుంది. విడదీసి విచారణచేసే విధానము ఉన్నంతకాలము కొల్లేరు ముంపు ప్రమాదమును అరిక్ట్టేస్థితిలో ఉండము. ఈ విషయములో తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ ధుం. హరికృష్ణంద్రప్రసాద్ (తణుకు): అధ్యక్షా, వరదల విషయములో మన ప్రభుత్వము తరపున రెవిన్యూశాఖామాత్యులు ఆయా జిల్లాలకు వెంటనే వెళ్ళడము, అక్కడ అన్ని గ్రామాలలో పీలయినంతవరకు పర్యటన చేయడము, అక్కడి statistics వాలవరకు చదివి వినిపించడము ఇవెక్కిడి ప్రభుత్వమువారు వెంటనే జరిపించిన చర్యలకు నేను వారిని మనఃపూర్వకముగా అభినందిస్తున్నాను. ఇప్పుడు చాలవరకు ప్రభుత్వము చేయగలిగింది చేసినదని చెప్పడానికి సందేహము లేదు. ప్రతి సంవత్సరం వరదలు రావటం, వరదల కాలములో ప్రజలు భయముతో శిబిరాల చూడడం జరుగుచున్నది. దీనికి శాశ్వతమని పరిష్కారం కోయడానికి వెంటనే ఈ ప్రభుత్వమువారు తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతయినా ఉన్నదని నొక్కి చెబుతున్నాను. ప్రతిసారీ, ప్రతిసంవత్సరం మనుగొంటూనే. ఇప్పుడేమి బుద్ధిమాలి ఎప్పుడుగా వరదలకు గురవుతున్నాము. వరదల విషయంలో మాకాళాఖామునుంచి మా జిల్లాలో ఉండిపోయి చేస్తున్న వరదల ప్రభుత్వాధికారులు తెలిసినవారమే. రెండుమూడు వందవన్నెలలోనూ వేంద్రప్రభుత్వమునుంచి flood protection schemes కొనము 2-3 కోట్లు మాత్రమే రాయలసీమ వంటివల్ల ఆ పనులు జరుగు తాయని ఆశించాము. కాని ఆ కొన్ని మాసములు 14 కోట్ల మాత్రమును వెచ్చించి నందువల్ల అనుకున్నవని పనులు చేయడానికి వీలుకాకుండా ఉండి ఇబ్బందులుపడినారు కలవచ్చారు. ఏమయినప్పటికి వేరే ఏస్క్రిములోనైనా ఉన్న savings ను ఉపయోగించి ఎర్ర కాలువలద్వారా రిజర్వాయరు లిట్టుకు

ముఖ్యం. ఎర్రకాలువ వంకరలతో కూడినది కాబట్టి వరదనీరు సకాలంలో చొచ్చుకొనడానికి ఆటంకంగా ఉన్నదని రైతాంగమువల్ల తెలుసుకున్నాను. కొన్నిచోట్ల ఆవశ్యకమైతే గట్లు ఎత్తుచేసి బలపరచి వంకరలు నిడివిగాచేస్తే ముందుగుక్రిందికిపోవడానికి అవకాశముంటుంది. సందమూరునుంచి ఉప్పుటేరు వరకు rough stone packing చేసి cement తో grout చేస్తే వర్షాకాలం నీటితాకిడికి చెడిపోకుండా ఉంటుంది. దానికి చర్యలు వెంటనే తీసుకోవడం అవసరము. మంత్రిగారు శెలవిచ్చినట్లు చేసే సహాయము కాకుండా కొన్ని భూములు వరదలవల్ల మేటవేసుకుపోవడము, కొన్నిచోట్ల భుభ్రంగా కోసుకు పోవడం జరిగింది—అన్నిచోట్లా ఎకరమునకు 50 రూపాయలు యివ్వడానికి సాధ్యము కాకపోయినా అట్లా నష్టానికి గురిఅయినచోట్ల తప్పకుండా యివ్వ డానికి ప్రభుత్వం ఆలోచించాలని తమద్వారా సూచనచేస్తున్నాను ఎనమదుర్రు కాలువప్రక్కగా ఉండడంవల్ల ఎర్రకాలువ, ఎనమదుర్రులోంచి కొల్లేరు ఉప్పుటేరువరకు మురుగుపోయి చాలా ఉధృతముగా వచ్చి పశ్చిమగోదావరి జిల్లాతో పెంటలకు చాలా నష్టము కలిగింది. 1958 వ సంవత్సరములోకూడా నా నియోజకవర్గములో సందమూరు, జగన్నాధపురము, దువ్వ గ్రామాలకు చాలా నష్టం కలిగింది. అదేమాదిరిగా ఆపక్కగ్రామాలు మళ్లా నష్టానికి గురి అయినవి.

ఎనమదుర్రు డ్రెయిన్ పోడగువవున్న గ్రామాలకు, కొల్లేరు, ఉప్పుటేరు వరకు రిటెయినింగ్ వాల్స్ చేయించి సిమెంటుచేసే దిట్టము చేయుటవల్ల, గట్లు ఎత్తుగా పెరిగిపోవడము మొదలగు జరిగిన నష్టాలు వెంటనే తీసుకొనవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాము. ఇండియా ప్రభుత్వమువారు ఈ flood relief కింద 3 కోట్లు యిచ్చినా, యివ్వకపోయినా, యితర schemes ను తీసుకొని వారి funds ను అయినా ఖర్చుపెట్టి ఈ ఎర్రకాలువ వెంట మొదట ఒకవంతు నష్టము రాకుండా జరిగిన నిదుపాయము చేయగలిగితే ఆశిస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు నా చమత్కృతులు అర్పిస్తూ వేర మిన్నువున్నాను.

పులిగ్రామములు వచ్చినవి. ఆ తాలూకాలో గ్రామములు ఒకదాని కొకటి అంటుకొని వుంటాయి. సరైన రోడ్లు లేవు. ఎక్కువ చెరువులు, కాలువలు వున్న ప్రదేశము. ఎక్కువగా పంట భూములువున్న ప్రదేశము. వెళ్ళడానికి వీలులేని గ్రామాలు చాల వున్నవి ఈ నీరు ఎచ్చుటవలన రోడ్లు కనబడక అంతా జలమయిపోయి చాల బాధలకు ప్రజలు గురికావలసివచ్చినది. అంతా జలమయము అవడముచేత తినడానికి తిండిలేదుకదా ప్రాణాలతో బ్రతకడానికి సరైన మంచినీరుకూడ దొరకక చాల బాధపడిరి చాల ఇండ్లు కూలిపోయినవి. పశువులకు నష్టము వాటిల్లినది. నిలవడానికి నీడలేకుండా అంతా సముద్రము మాదిరి తయారైనది ప్రభుత్వమునకు వచ్చిన రిపోర్టులు complete అయినాయని నేను అనుకొను. ఇంకా చాల వస్తాయి. కొంత ఇండ్ల మరమ్మత్తులకు సహాయము చేశారనుకోండి. మూర్తి రాజుగారు చెప్పినట్లు పెద్ద ఇండ్లు కూలిపోయిన వారికి రు. 30 లు చాలదు ఇంకా బాగా సహాయము చేసినట్లయితే నిజమయిన సహాయము చేసినవారము అవుతాము. ఈవరదలు ప్రతిసంవత్సరం వస్తున్న వే. పాతవే అని ఒకవిధముగా త్రోసిపేసినట్లుగా, మేము అంతామాట్లాడినపుడు, మన ముఖ్యమంత్రిగారు అంటారు. అవి పాతవే కావచ్చు. వాటికి శాశ్వతమయిన నివారణోపాయాలను చేయకపోతే ప్రతిసంవత్సరము నష్టము కల్గిస్తూనే వుంటాయి. గ్రామాలనుంచి బయటగ్రామాలకు పోవడానికి వీలులేకుండా నీటిమయము అయినది. మా నియోజకవర్గమునుంచి వచ్చిన వారిని అందరి గ్రామాల సంగతి అడిగినపుడు ఒక గ్రామములోనివారు మరొక గ్రామములోనివారు ఎలా వున్నారో వెళ్ళి చూడడానికికూడ కుదరలేదు. వెళ్లము కాము ఏమములను తెప్పలుగా చేసుకొని వెళ్ళి మాసి వచ్చినామని చెప్పారు. పరిక్షేంద్రప్రసాదరావు చెప్పినట్లు శాశ్వతనివారణము చేయాలి. బుడమేరు పాతదే కావచ్చు. అయితే మనలను అవి మరిచిపోవు ప్రతి సంవత్సరము నష్టముకల్గిస్తూనేవుంటుంది. ప్రతిసంవత్సరము నష్టపడేబదులు శాశ్వత నివారణోపాయాలను చేయాలని కోరుచున్నాను. Reservoir కట్టేవరకు ఈ ప్రమాదము తప్పదు. అప్పుడు relief కాకుండా ఇంకా సహాయము చేయాలి. ఖరీఫ్ పంటలు పోవడం వల్లనుంచి ఆసు తెప్పించి ఇచ్చినట్లయితే మాదిరిగానయినా మన కన్నకూన రోశయ్యమండలి వైద్యులు సూతో చెప్పారు. ఇంకా చెప్పవలసిన పని ఒక్కటి వుంది. కాబట్టి ఆ grains ను కూడ supply చేయవలసిందిగా కోరారు. జిల్లా అధికారులకు తగిన instructions ఇంకా వివరములు reports తెప్పించుకొని తగిన సహాయము చేయాలి. ఈ రిపోర్టును ఇంకా తెలుస్తూనేవుంటుంది. ఈ discussion అయిపోగానే దేనిమీద ముద్రిస్తారు. P. W. D. మంత్రిగారు. ఆకుతోటి M.L.A. ఇంకొని ఒక పెద్దచెరువు వెళ్ళి అక్కడ కొన్ని కాలువలు కట్టినట్లయితే బాగుంటుందని కోరినవున్నాను. ఈ విధముగా ఇక్కడ చేశారనుకో వాళ్ళకి

తగిన సహాయముచేయాలి. కొంతమంది 2 అణాలు పంట, 4 అణాలు పంట అని అఫీసరులను పట్టుకొని ప్రాయించుకొంటారు. నిజముగా నష్టపడినప్పటికి మొత్తాటి వారికి అసలు remission ఇవ్వరు. ఈ విషయములో తగిన instructions పంపి తగు సహాయముచేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ యస్. కె. వి. కృష్ణారావు (తాడేపల్లిగూడెం-జనరల్): అధ్యక్ష, ప్రతి సంవత్సరము ఆంధ్రప్రదేశ్ లోని ఏదో ఒక ప్రాంతములో వరద రావడము, ప్రజలు చాలా యిబ్బందులకు నష్టాలకు లోనుకావడము జరుగుతున్నది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు తాత్కాలిక సహాయముచేయటము తప్ప ఈ వరదలవల్ల వచ్చే నష్టాన్ని ఎలా నిరోధించాలి అనే చర్యలు ప్రభుత్వము తీసుకొనడములేదు. జులై 28 వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లాలో వచ్చిన వరదలవల్ల విపరీతమైన నష్టము సంభవించినది. బుడమేరు, తమ్మిలేరు, ఎర్రకాలువ ఒక్కసారిగా పొంగి పొరలి కనివిని ఎరుగనంత ఉధృతముగా వచ్చి ప్రజలకు నష్టమును కలుగచేసినవి. నేను ఆ రోజున ఏలూరు పట్టణములో వున్నాను. ఏలూరి పట్టణము గూర్చి మంత్రిగారు ఏమి reference ఇవ్వలేదు. ఆ దృశ్యాలను చూచిన హృదయ విదారక దృశ్యాలుగా కనిపించును. తమ్మిలేరు పట్టణగలు పొంగడమువల్ల ఏలూరు పట్టణమునకు అంత ప్రమాదము సంభవించలేదు. రాత్రివేళ వరదవచ్చి పట్టణమైతే చాలా ప్రాణములకు కూడ నష్టము కలిగేది. దైవ కృపవల్ల పట్టణగలు వరదరావడము ప్రజలు మేలుకొనడానికి అవకాశము కల్పించింది. ఏలూరు పట్టణములోనే 5 అడుగుల నీరు వరకు వచ్చినది. చాలామంది ప్రజలు నిరాశ్రయులైనారు.

ఏలూరు పట్టణంలోని వారికి మాత్రం చాలా నష్టమని తీర్మ. ఈ నియోజక వర్గమైన తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో కూడ ఈ వరదవల్ల విపరీతమైన నష్టంకల్గింది. మూళ్ళపల్లి రైల్వేస్టేషన్ washout అయింది. మూళ్ళ రైల్వే గట్టు రైలుండి రాకపోకలు నిల్చిపోయి మా వైపు ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మూళ్ళ, దుగ్గిరాల, ఆ మధ్యప్రాంతాలలో 10, 15 రోజులు నీళ్ళువదిలే వెడల్పు పెద్దది కాదు. 10, 20 అడుగుల వెడల్పు వున్నచోట్ల వంతెనలు కట్టవచ్చును. మాకు ఈ ప్రభుత్వం ఫిరోజ్ పర్యటనకు వచ్చినప్పుడు, మంత్రిగారు, మీ state-మెంట్ లో చెప్పారు. వారు చెప్పిన ప్రకారం ఇండ్లు పడిపోయినవాటికి 50 లకు, ఇన్సూరెన్సు చెప్పారు. అది చాలా తక్కువ అని మేము చెప్పినట్లుగా మొత్తం మీద 50 రూ. లు చేయడానికి వీలవుతుంది. ఈ విషయంలో రెవిన్యూ డిపార్ట్మెంటు వారు, రెవిన్యూ అధికారులు ప్రతి ఇంటి వద్దకెళ్ళి వారికి instructions ఇవ్వవలసిన అవసరమున్నది. ఇండ్లు పడిపోయినవారికి 500 నుండి 1000 వరకు, పశువులు 10 లకు పైగా చనిపోయిన వారికి 500 నుండి 1000 వరకు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

కోరుతున్నాను. చిన్న చిన్న రైతులు, మధ్య తరగతి కుటుంబాలు పునరావాస సౌకర్యాలు కల్పించు కోటానికి వారికి కనీసం 8000 రు॥ రైనా loans రూపంలో ఇవ్వాలని కోరుతున్నాను. భూములు మేటవేసుకొనిపోయాయి. వాటిని బాగుచేసికొనుటకు బుల్ డోజర్సును free of cost కు గాని లేదా తక్కువ rate కు అద్దెకు గాని ఇవ్వవలసివుంది.

శిస్తు రెమిషన్ గురించి., శివ పంట గురించి చాలమందిచెప్పారు. డెవలప్ మెంటు బ్లాకులలో rural housing scheme క్రింద unspent amount వున్నట్లు తెలుస్తున్నది. దానిని ఇటు divert చేసి co-operative department ద్వారా ప్రజలకు అప్పుగా ఇప్పిస్తే బాగుంటుంది. Borrowing capacity ని యింకా raise చేసియింకా ఎక్కువ మొత్తాలను, credit co-operatives నుండి rural banks నుండి సొమ్మును ప్రజలు తీసికొనే అవకాశాన్ని ప్రభుత్వము కలుగ చేయాలనిమనవిచేస్తున్నాను. ఎట్టేటు గ్రామాలలో తెగిపోయిన minor tanks ను ప్రభుత్వమే తీసికొని మరమ్మతు చేయించవలసిందని మనవి చేస్తున్నాను. మా పశ్చిమ గోదావరిజిల్లాలో రోడ్డు, రైలు, కాలవ ఈ మూడు parallel గా వస్తూవుంటాయి. రైలురోడ్డు వైనీరు పోవటానికి స్లూయిస్ వున్నాయిగాని parallel గా ఉన్న రోడ్డుకు అటువంటివి లేవు. వాటిని ఏర్పాటుచేయించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రోడ్డు, కాలువ, రైల్వేలైన్ ఈ మూడు parallel గా వున్నవి కనుక ముందుగు పోవటానికి అవకాశాలను ఎక్కువగాకలుగచేయవలసివుంది. ఆముదుగుంటారుదళ సౌకర్యాలు లేకపోవటంవల్లనే మీమడోలు 2 మూళ్ళ గ్రామాలకు ఉరక ప్రమాదం కల్గిందని మనవిచేస్తున్నాను. అక్కడ చాలా భూములు నీటితో మునిగి వున్నాయి. ఆ నీరు వెళ్ళుటకోయే అవకాశములేదు. కొన్ని ప్రాంతాలలో కొన్ని చక్కటి ప్రతిపాదనలు మనకుతోచి చిన్నమే ఒకనిర్మాణ పనిని చేపడుతుంది. ఆ ప్రాంతాలవారు అధికారులకు ప్రజలు ఆ చోట్ల ప్రక్కన ప్రజలు అర్జీలు పంపుకొన్నారు. వాటికి ఆ విధానాలను విడియచేయించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మెంటువారికి ఆర్డరు ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యమంత్రి యొక్క ఆర్డరు వల్ల కొన్ని పనులు చాలా నష్టం కల్గింది. రోడ్డుపై కంకర గాని, మట్టి గాని లేదు. పురాణ మునిసిపాలిటీవారు ప్రత్యేకంగా 10,000 నగదు ఇవ్వటమేగాక ఇతరులు ఎవరైనా ఇచ్చినచో వారిదగ్గర నుండి మరొక రు. 5,000 ఇవ్వాలని ఆదేశించింది. మీరిచ్చిన 5000 రూ॥ కు వెంటనే sanction ఇవ్వించవలసిందిగా కోరుతూ సెలవుతీసికొంటున్నాను.

శ్రీ వి. వెంకటేశ్వరరావు (మైదవోలు): అధ్యక్షా! [illegible]

relief measures తీసికోవటమే జరుగుతున్నది కాని శాశ్వతంగా వాటిని అరికట్టటానికి తీసుకొనేచర్యలు చాలా తక్కువగా వుంటున్నాయని చెప్పటానికి విచారిస్తున్నాను. కృష్ణాజిల్లాలో బుడమేరు చాలా ప్రదానమైనది. విజయవాడ తాలూకాలోను, కైకలూరు తాలూకాలోను కొన్ని గ్రామాలు మునిగిపోయాయని మంత్రిగారు చెప్పారు. నేను ఆ ప్రాంతాలను స్వయంగా చూచాను. విజయవాడలో కొంతభాగం, గన్నవరం తాలూకాలో కొంతభాగం, గుడివాడ తాలూకాలో బుడమేరుకు ప్రక్కన వున్న గ్రామాలు చాలా దెబ్బతిన్నాయి. కైకలూరు తాలూకాలో కొన్ని ప్రాంతాలను చూస్తుంటే పెద్ద సరస్సులాగా వుంది. అక్కడ వున్న కొల్లేరు, యింకా మురుగుకాల్వలు కలసి ఒక పెద్ద సరస్సులాగా కన్పిస్తోంది. West Godavari లో వున్న తమ్మిలేరు ఎర్రకాలువలోనికి, ఎర్రకాలువ కొల్లేరులోనికి, కొల్లేరు ఉప్పుటేరులోనికి ప్రవహించటం వల్ల అది పెద్ద సరస్సుగా తయారైనది. ఆ విషయంలో ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసికోవాలి. బుడమేరు డైవర్షన్ స్కీమును 8½ సంవత్సరాల క్రిందట ప్రారంభించి ఒక్క సంవత్సరంలోగానే పూర్తిచేస్తామని ఆనాడు ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని ఇప్పటివరకు అది పూర్తికాలేదు. దానివల్ల యింకా కొత్తసమస్యలు ఉత్పన్నమై అవుతున్నాయి. ఈనాడు బుడమేరు తుడివైపు గల కట్టకు రెజిహాడ - తిరువూరు మధ్యగల 500 ఎకరాలకు ముంపు పోయే సౌకర్యములు లేకపోవుటచే వర్షం కురుస్తూనే మురుగునీరంతా కాల్వలోనికి వచ్చి ఆ 500 ఎకరాల భూమి మునిగిపోవటం జరుగుతున్నది.

అదేవిధముగ బుడమేరు వరద వస్తూంటుందని భద్రపరచిన కట్టలు పోయిడము జరుగుతున్నది. ఈ అనేక చోట్లలో కొన్ని Collector తనకు ఉన్న అధికారమును ఉపయోగించుకుని acquisition లో వున్న భూములన్నిని వ్యాధీనము చేసుకోకపోవుటవల్ల కొన్ని కొన్ని చోట్లలో పరిధకట్ట పూర్తయిడము, కొన్ని కొన్ని చోట్లలో పూర్తికాకపోవడము, దీనివల్ల మధ్యమధ్యలో gaps ఉండడమును జరిగింది. ఈ gaps వల్ల వచ్చిన వరదనీరంతా gaps లోనే గుండా వచ్చి పొలములలోనికి పారి పొలములన్నీ పాడుచేసింది. ఈ ఎర్రకాలి నుండివచ్చిన నీళ్ళను ప్రజలు ఎర్రకాలి ఉప్పువాగు అక్కడనే కట్టివేసివుంటే, ఇతర మెట్ట ప్రాంతాలకు ప్రవహించి, పొలములు పాడుచేయడమును తగ్గించి ఉండేవారము. కాబట్టి ఈ రెండు కాలువల వెంబడి కాలువగట్లు ఎత్తుచేయడము, ఎక్కడ gaps ఉన్నవో అవి పూర్తిచేయడము అవసరము. కాబట్టి వెంటనే కాలువకట్టలు పూర్తిచేయడము అవసరము. ఇంకా చాలా కట్టలు నిర్మించవలసిన అవసరము వున్నది. [illegible]

బైటికి పోవటానికి తగిన ఏర్పాట్లు చేయవలసిన అవసరము ఉన్నది ఇదేమాదిరి విజయవాడతాలూకా మైలవరం ఫిర్కాలోను, తిరువూరు, నూజివీడు తాలూకాలలోను వర్షాలు ఎక్కువగా కురియడమువల్ల చెరువులు అన్నీ తెగి పోయినవి. నేను ఆ ప్రాంతములో ఉండేవాడిని గనుక చెప్పగలుగుతున్నాను. ఒక్కొక్క సమయములో ఎక్కడికైనా పోవాలంటే ప్రయాణము చేయటానికి వీలులేని పరిస్థితులు ఉంటాయి. చెరువుగట్లను బాగుచేయటానికి కలెక్టరుకు ఉత్తరువులు వెంటనే ఇవ్వాలి. దానికి తగిన డబ్బుకూడ అలస్యము కాకుండా శాంక్షను చేయాలి. తరువాత **Upputeru Widening Scheme** విషయములో పనులు చాలా మందకొడిగా జరుగుతున్నవి ఎందుకంటే, బైకలూరు తాలూకాలో మురుగునీరు అంతా పొలములమీదకు వచ్చిపడుతుంది. మురుగుకాలవలు సిండిపోయి పారుతూఉంటాయి. వర్షాకాలములో మురుగు నీరు ప్రవహించడమువల్ల అదిఅంతా పోయి కొల్లేరులో చేరుతుంది కొల్లేరు అనగా ఒక సరస్సు. ఈ మురుగునీరు కాలవలద్వారా పోవడమువల్ల, కొల్లేరు అంతా ఒక పెద్ద సరస్సుగా ఏర్పడుతున్నది. అక్కడవున్న వేలాదిప్రజలకు మంచినీరు దొరికే అవకాశము లేదు. వర్షాకాలములో అసలే దొరకదు. ఈ విషయములన్నీ ప్రభుత్వమువారు గుర్తించి మురుగునీరు బైటికిపోయే సదుపాయము చేయవలసిందిగా మనవిచేస్తున్నాను. ఈ విషయములో తక్షణ చర్యలు తీసుకోవలసి ఉంటుంది. లేకపోతే ప్రజలకు మంచినీరు దొరకక చాలా ఇబ్బందులు పడతారని గుర్తించాలి.

తరువాత కృష్ణానది విషయము ఒకటి ఉన్నది. చాలాకాలం నుంచి సంవత్సరములుగా ప్రతి సంవత్సరము కృష్ణానదికి వరదలు వస్తున్నవని ప్రభుత్వానికి, ప్రజలకు, సభ్యులకు అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికి రెండు సంవత్సరముల క్రిందట అధ్యక్షులవారైన మీరు ఆ ప్రాంతములో ప్రయాణము చేస్తూఉండగా కూడ పారిపోయి మునిగి ఆనిపోయినవి. తరువాత దానిని బైటికి తియటానికి ఎంతో శ్రమపడవలసి వచ్చినది. ఈ విషయము మీకు జ్ఞాపకము ఉండవచ్చును. ఈ వరదలవల్ల గుంటూరుజిల్లాలో పైకుంటపురంవద్దనుంచి విజయవాడవరకు వరదకట్ట పోయినది. కట్టిన **Road Regulator Bridge** వల్ల కృష్ణానది పొంగిపొర్లి పెరిగిన ఉధృతము వరద వచ్చినది. నీరు ఉధృతంగా ఉన్న ప్రదేశాలనుండి ప్రవహిస్తూ ఉరుకుంది. వర్షాకాలము వచ్చినప్పుడల్లా ఆ ప్రాంతాలలోఉన్న ప్రజలు ఏదేవస్తుందో కృష్ణానది మీదవచ్చి పడుతుందోనని భయప్రాంతులై ఉంటారు. అందులో ముఖ్యంగా గొల్లపూడి కృష్ణానది పాయఒడ్డున ఉన్నది. ఊరుకూడి, పోరంకి అగ్రహారము పాయకి అటక అనే గ్రామాలు ఇవన్నీ మరీ ప్రమాదములో ఉన్నవి. అందులో మరీముఖ్యంగా

ఆనుకునివున్నది. వరదవస్తే, ముందు ఈగ్రామమునకు వస్తుంది. ప్రతిసంవత్సరము అక్కడినుంచి ప్రజలను అనతలఒడ్డుకు చేరవేయవలసి వస్తున్నది. అక్కడ హరిజన కుటుంబాలుకూడ ఉన్నవి. వాళ్లకు వేరేస్థలమును చూపండి, మేము రోడ్డువెపుకువచ్చి ఇళ్లుకట్టుకుంటాము అని ఎన్నోసార్లు విజ్ఞప్తులుచేశారు. వారు రావటానికి సిద్ధముగా ఉన్నామనికూడ చెప్పుకున్నారు. అదేవిధముగ ఇబ్రహీంపట్నం, జూపూడి ప్రజలుకూడ వేరేస్థలములకొరకు ప్రభుత్వాన్ని అడిగియున్నారు. ఇదిజరిగి యిప్పటికి ఒకసంవత్సరము అయినది. కాని ప్రభుత్వము వళ్లోంటిచర్యలు తీసుకోలేదు వాళ్లకు ఇళ్ళస్థలములు ఇవ్వలేదు ఈవిషయమును గురించి నేను మంత్రిగారి దృష్టికికూడ తేవడము జరిగింది. వారు ఇళ్ల స్థలములకు కావలసినడబ్బు ఇచ్చుటకు సిద్ధముగ ఉన్నారనికూడ మంత్రిగారితో చెప్పాను. కాబట్టి కృష్ణానది వరదలవల్ల ఈగ్రామాలప్రజలు, హరిజనులు పడే ఇబ్బందులు గురించి, ప్రభుత్వము వెంటనే **acquisition proceedings** ద్వారా వాళ్లకు వేరేచోట ఇళ్ళస్థలములు ఇప్పించటానికి కలెక్టరుకు ఉత్తరువులు పంపవలసిందిగా కోరుతున్నాను. అవసరమైతే కలెక్టరు **special powers invoke** చేసి అయినా **acquisition proceedings start** చేసి ఇళ్ళస్థలాలకు ఏర్పాటుచేయటానికి ఉత్తరువులుఇవ్వమని కోరుతున్నాను. అందులో ముఖ్యంగా జూపూడి, పాయల అంతగ్రామస్థులకు అత్యవసరముగ ఇళ్ళు కట్టుకోవానికి ఏర్పాటు చేయవలసి ఉంటుంది. ఈవిషయము ఇదివరకే **correspondence**లో ఉన్నది. గనుక ప్రభుత్వము తక్షణచర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

తరువాత సార్లు పస్తరు మాలా ప్రభావమైన సమస్యగా వర్ణించి. కొన్నికొన్ని ప్రాంతాలలో మురుగునీరు రావటంవల్ల పొలములలో వేసిన వారు తిరిగా కొట్టుకునిపోయింది. కైకలూరు తాలూకాలోని రైతులు మరల మాకు వాయిస్తరుచే వేసి ఊడ్పు ఊడ్పుకుంటామని అడిగినవారిలో, వాళ్లకి **Intensive Manures Scheme** క్రింద మనము అనేకమంది మేస్త్రీలను ఏర్పరుచుకున్నాము. ఆ మేస్త్రీలద్వారా ఎక్కడెక్కడ డ్రై చేసి వారుంటున్నారో వాళ్ళని తెప్పించి అవసరమైన ప్రాంతాలకు పంపటానికి తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతూ నేను ముగిస్తున్నాను.

తరువాత **remission** ఇచ్చే విషయమునుగురించి మంత్రిగారు కొంత వివరణయివ్వవలసి ఉంటుందని వారికి చెప్పవలసి వచ్చింది. వారు ఇంకా ఏమీ చెప్పలేదు. ఇంకా వారు పరిశీలిస్తామని చెపుతున్నారు. వారుకూడా పరిశీలన అనంతరమే ఏదైనా చెప్పగలరు. ఇంతకంటే వివరంగా ఏమీ నేను మాట్లాడటంలేదు. ఈ మాత్రం వివరాలు వారికి ముందుగా ఇవ్వటంవల్ల వారు ఇంకా

నను వారు పెట్టిన ఖర్చులకే చాలదు. అందుపల్ల ఆరుఅణాలపంట పండినప్పటికినీ, పూర్తి రెమిషను ఇవ్వవలెనని, మంత్రిగారు ఈ విషయములో కొంత సానుభూతి చూపగలరని ఆశిస్తూ, నేను ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను

*శ్రీ కె. అప్పారావు (కైకలూరు) : అధ్యక్షా, పెద్దలు రెవిన్యూమంత్రి గారు వరద ప్రాంతాలలో పర్యటించి వచ్చినందులకు, వారు ప్రభుత్వానికి త్వరలోనే రిపోర్టును అందజేసినందులకు చాల సంతోషము. అందుకు నేను వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. మిత్రులు చాలామంది నూట్లూడారు. బుడమేరు, తమ్మిలేరు, ఎర్రకాలవ ఈ మూడున్నూ పొంగి వరదలు ప్రవహించేటప్పుడు దేశములోని పంటను ఎంత భీభత్సముచేయునో, వాటిని గురించి మిత్రులు వివరించి చెప్పారు. ఆయితే బుడమేరు ప్రాంతములోను, ఎర్రకాలవ ప్రాంతములోను, తమ్మిలేరు ప్రాంతములోను ప్రవహించే నీరు అంతా చివరికి కొల్లేరు చేరుతున్నది. ఇక్కొక్కటిచేసే భీభత్సము ఎంత ఉంటుందో, ఈమూడును చేరినచోట ఎంత ఎక్కువగా ఉంటుందో ఊహించగోరుతాను. అది ఇంత అని చెప్పనలవికాదు. మూడి కొల్లేరు ప్రాంతము గనుక చెప్పవలసివస్తున్నది. సముద్రములోకి ఆ నీరు పడకుండా ఆంతయు కొల్లేరులోనికి చేరుతున్నది. ఈ భీభత్సముగురించి మిత్రులందరు చెప్పిన వివరముల sum total కొల్లేరు ప్రాంతములో ఉన్నది. ఆ సమయములో అన్ని చోట్లలోను మురుగు కాలవలద్వారా వర్షపునీరు, వరదనీరు అంతా ఉప్పుటేరులోనికి వస్తుంది. అక్కడినుంచి సముద్రములోనికి పోవడానికి కొంత కాలము పట్టుతుంది. అందువల్ల మురుగుకాలవలలోని నీరు వేగుగా మా ప్రాంతములోనికి ధాకాపోయినమ్ము, కొల్లేరు పొంగడమువల్ల, కానివ్వండి, ఉప్పుటేరులో పడడమువల్ల మురుగుకాలవల ప్రవాహం అందులో పడడము వల్ల వానివ్వండి, ఫలితముగానై నేమిటి, మొత్తముమీద మా ప్రాంతమే ఎక్కువగా దెబ్బతిన్నది. రెవిన్యూమంత్రిగారు ఆ ప్రాంతములు చూచి వర్షానికి వ్యయంగా పనిచాడాన వేసుకున్నందుకు మనఃపూర్వకంగా అయితే శాశ్వతమైన విషయం మీద కొన్ని మాకు తెలియచేశాము. అందుకు ఏదోతాత్కాలిక relief ఉన్నామని ఉన్నప్పటికి, కాని ఈ శాశ్వతమైన ప్రయోజనముపల్ల మీరిచ్చినగాని ప్రజలము ఆనంద పడుచు తప్పించుకోలేము. ఆంధ్రాచేయండి, అని వారు అడిగినమ్ము, అంతకంటే చేయమనికి వీలుకాదని మంత్రిగారు చెప్పినమ్ము, కాని ఇటువంటి శాశ్వతమైన కొద్ది మార్పులతో వారి అవసరములు, ఇబ్బందులు తీరవచ్చని వారికి శాశ్వతమయిన నష్టారణము చేయవలసి ఉంటుంది. ప్రభుత్వముకూడ గమనిస్తూ వస్తున్నాము. Upputeru Widening Scheme ఉన్నది. అది అప్పటికి వాయిదా వేయవలసివచ్చినా, కడ్డాలతో కానీనట్లో అరకొరమాయి మళ్ళీటిలాంటి ప్రజలు కోరడము జరుగుతూనే ఉన్నది. ఈ వాతావరణం పోయి

చేయాలి. అన్ని ప్రవాహాములు వచ్చి ఇందులో కలియడమువల్ల. ఇది పొంగి గ్రామములమీద పడుతున్నది. పంటలు, ప్రజల ఆస్తిపాస్తులు అన్నీ నష్టపరుస్తున్నది. అందులో వర్షాకాలములో ముఖ్యంగా వాట్లకాలములో వస్తుంది. ఒకసారి వార్లుబోపి వైరు వేస్తే ఈనీరువచ్చి నీరు ఎగదన్నడమువల్ల, కొంత మునిగిపోయి, కొంత కొట్టుకొనిపోయి చాలా బాధిస్తున్నది అన్ని చోట్లనుంచి నీరు వచ్చి పడుతూంటే, ఆ ప్రవాహాము అంత ఇంత అని చెప్పటానికి అలవి కాదు. ఈ విధముగ ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నపించాము మంత్రులు అందరు వచ్చారు. చూచారు. వెళ్ళారు కాని, result మాత్రము శూన్యముగ కనబడుతున్నది. ఆనాడు సంజీవరెడ్డిగారు P. W. D. మంత్రిగారు వచ్చి చూచారు. ఈనాడు P. W. D. మంత్రి అయిన నరసింగరావుగారు వచ్చి చూచారు అందరితోను నేను చెప్పాను. ప్రజలు దెప్పుకున్నారు తరువాత సంజీవరెడ్డిగారు, గవర్నరు త్రిపాఠీగారిని వచ్చి చూచేటట్లు చేశారు. దాని పలితముగ జంగంరేమిటంలో. ఈ స్కీమునకు first priority ని ఇవ్వమని అన్నారు. దానికి 60 లక్షలు అవుతుందని. దీనివల్ల కొన్ని లక్షల ఎకరాలకు ఉపయోగము ఉంటుందని, ఇందులో ఏమాత్రము ఖాళ్యము చేయకూడదన్న సిఫారుసుతో proposal ప్లానింగు కమీషనువద్దకుకూడ పంపడము జరిగింది.

Planning Commission వారి sanction లేకుండానే మన ప్రభుత్వం వారు ఆనాడు 4 లక్షల రూపాయలు ఖర్చుచేయడం జరిగింది. 60 లక్షల రూపాయలు ఖర్చుకావలసినచోట 4 లక్షలు మాత్రమే ఖర్చుచేశారు. అయితే Planning Commission వారి approval రాలేదని, ఈ కష్టగాధ అక్కరలేదని పిండుతున్నాము. 6 లక్షల రూపాయలతోనో, 4 లక్షల రూపాయలతోనో నెమ్మది, నెమ్మదిగా జనిపాగితే ఈ పని పూర్తి కావడం, మేము చూడ మేమోనని భయాందోళనలు కన్నవి. Planning Commission వారు ఒప్పుకోకపోవడం వలన అయిపోయిందా మన ప్రభుత్వం ఢిల్లీ ప్రభుత్వం వారివై ఒత్తిడి వారిచేత ఒప్పించి వెంటనే large scale లో ఈ మురుగు కాలువలను మరమ్మతు చేయించవలెనని కోరుతున్నాను. మట్టిలో క్రిమికీటకాలు ప్రాణికోటి, ఇవి విదేశములనుండి రాజాలవని చెబుతున్నారు. దానికి లక్షల ఖర్చుచేయటం, లేదు అక్కరలేదు నాబంధించిన నేలలు ఇవి. 2 వాగ్దేవుల వరకు ప్రవహిస్తూ చెప్పడం చేస్తున్నారు. వర్షం పుట్టి శ్రీశైలమోయి అనువరకు మా అందరి నోళ్ళు మూతపడి మేము మాట్లాడకుండా గాను ఉండేటందులకు అనుకూలంగా dredgers ను తెమ్మనడమే పెట్టి మురుగు కాలువలను ప్రవహించి కాళ్ళకుగా చేసినట్లు అయితే చేయడం వల్లకాదని కోరుతున్నాము. ఈనీరు అంతా ప్రజలను ముంచుతుంది గాని, మాకు కొంచెంకూడా ఉపయోగం కాబట్టి ప్రవాహాము ఎక్కువగా ఉన్నప్పుడు ఆ కాల్వలు ఎందుకు

సరిచిపోతున్నాను. బాగా వంటలు పండిన సంవత్సరం మాకు మురుగు ఎక్కడ ఉన్నది, మాకు బాళవా కావాలి, కాలువల త్రవ్వుట సంగతి నిదానంగా చూచుకోవచ్చును అని అంటున్నాడు. మునిగిపోయిన సంవత్సరాలలో "అయ్యో మునిగిపోయింది, ఈ సంవత్సరం బాళవా లేకపోతే ఎట్లా? మనుష్యులకు లేకపోతే మానె పశువుల గ్రాసానికైనా మాకు బాళవా కావాలికదా" అంటున్నారు ప్రతి సంవత్సరం మురుగు సంగతి మరచి పోతున్నారు మునిగిన సంవత్సరం second crop ఇవ్వడంవల్ల ఈ మురుగు కాలువల మరమ్మతులు ఆగిపోతున్నాయి

ప్రతి ఏటా నాలుగైదు వందల మంది రైతులను ఎదిరించి, పదిమంది సాయంతో నేను కొన్ని కాలువలు త్రవ్విస్తున్నాను. "శాశ్వతమైనటువంటి ప్రయోజనం మనకు కావాలి. తాత్కాలికప్రయోజనంకాదు మనకు కావలసినది అందులో drainage సమస్య జీర్ణకోశం సమస్యవంటిది. ఇరిగేషన్ కన్న drainage కి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి ఈ జీర్ణకోశం బాగుపడితేనే మనము తినేటటువంటి ఆహారం మనకు వంటపట్టడానికి అవకాశం ఉంటుంది" అని చెప్పి కొన్ని వందలమంది రైతులను ఏకీటా ఎదిరించి నాసరే ఈ మురుగు కాలువలు కొంత త్రవ్వించడం జరుగుతున్నది. తరువాత ఎదిరించలడిన రైతాంగమే "చాలా గొప్పపని జరిగినదండి, మేము ఇంతపని జరుగుతుందని అనుకోలేదు, బ్రహ్మండముగా మీ కాలువలను త్రవ్వించారు చాలా గొప్పగా ఉన్నది; పదో ఆనాడు తాత్కాలిక ప్రయోజనాన్ని ఆశించి, మిమ్ములను ఎదిరించినాము" అని చాల్లు చెప్పిడం, మేము ఊరటచెందటం ప్రతి సంవత్సరం కూడా జరుగుతున్నది. ఈ సంగతి మన ముఖ్యమంత్రిగారికి, శ్రీ నరసింగరావు గారికి కూడా తెలుసు. ఒకానొకప్పుడు అనేకమంది రైతాంగం "మా కాలువలు ఇపుడు వద్దండి, అధిక ఆహారోత్పత్తికి మాకు second crop కావాలన్న సమయంలో కొంత ప్రాంతాన్ని ఇవ్వుజేసి పెదకొమ్ములేరు డ్రైన్, చిన్న కొమ్ములేరు డ్రైన్, పెదలంక డ్రైన్, పుల్లమలంక డ్రైన్ మొదలైనవాటిని మాకు త్రవ్వించివున్నారు. ఈ త్రవ్వించిన ఫలితం మేము ఈనాడు పొంది ఉన్నాము. గుడివాడ, బందరు, విజయవాడ మొదలైన మెరక తాలూకాలలో కొంతభాగం మునిగిపోయినప్పటికి మా పల్లపు తాలూకాలో నేను బయలుదేరి వచ్చేముందు వరకు సుభిక్షముగా ఉన్నది. చాలా సంతోషించాము. పల్లపు తాలూకాలో ఈ సంవత్సరం పైరులు బాగాఉన్నాయి. అయితే ఎర్రకాలువ, బుడమేరు, తమ్ములేరు ఒక్కుమ్మడిగా రావడంవల్ల తరువాత అంతా ఉలమయమై పోయిందని వార్తలు వచ్చినవి. మా తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు కూడా ఈ మధ్య ఒక ప్రకటన చేశారు. చాలా alarming గానే రిపోర్టునచ్చింది. కైకలూర్ తాలూకాలో 40 వేల ఎకరాలలో పైరు దెబ్బ

తిన్నదని వారు వ్రాశారు. కొల్లేటివరదల మూలంగా కైకలూర్ తాలూకాలో 80 గ్రామాలలో 40 వేల ఎకరాల పంటభూమికి దెబ్బతగిలిందని తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు చెప్పారు. బుడమేరు, తమ్మిలేరు, ఎఱ్ఱకాలువ, ఇవన్నీ తీవ్రంగావచ్చి కొల్లేరుకు తగిలాయి. ప్రతి గ్రామంలోను కడకు తిండికరువైనది. ప్రజలు దోనెల మీద మెరక గ్రామాలకు చేరుకుంటున్నారు. కొల్లేరు ప్రాంతంలో ప్రజలు islands లో ఉంటారు. చుట్టూ జలమయం. దోనెల మీద ఒడ్డు చేరవలసిన పరిస్థితి వచ్చినది. పైరులు మునిగిపోయినవి. పశువులు చాలా చనిపోయినవి. నాగళ్లు గాని, గడ్డివాములు గాని కొట్టుకొనిపోయినవి. మురుగు కాలువలు పొంగి గ్రామాలపైకి వచ్చినవని, చాలా నష్టం కలుగజేస్తున్నదని మొత్తం 40 వేల ఎకరాలలో పైరులకు దెబ్బతగిలిందని తాలూకా కాంగ్రెస్ వారు పత్రికా ప్రకటన చేశారు. మండలి కాంగ్రెస్ అధ్యక్షులు కూడా నాకు telegram పంపారు. ప్రభుత్వంవారు తాత్కాలికంగా relief పర్చాటుచేశారు. దానికి నేను వారికి నమస్కృతులు అర్పిస్తున్నాను. అయితే శాశ్వతంగా ముంపును నివారణచేయుటకు గాను ఉప్పుటేరును వెడల్పుచేసే పథకానికి ఢిల్లీ ప్రభుత్వాన్ని ఒప్పించి, వెంటనే ఆ పథకాన్ని అమలుపరచవలసినదని ప్రార్థిస్తున్నాను.

*శ్రీ ఎ. బాపిరెడ్డి (కావ్యూరు-జనరల్): అధ్యక్షా! పెద్దలయినటువంటి రంగారెడ్డిగారు ఇప్పటిగా నున్నప్పటికీ వరద ప్రాంతములలో పర్యటించి సమగ్రమైన నివేదికను మన ప్రభుత్వమునకు ముందు పుంచడం చాలా ప్రశంసనీయమైన విషయం. వరద నివారణ గురించి ఆంధ్రరాష్ట్ర ఏర్పాటులో 1955 వ సంవత్సరములో మాట్లాడుకున్నారు. అయితే యీ మాటను సంవత్సరములో కూడా ముందుకుగాను ఒక రూపాయి అయినా ఖర్చుపెట్టలేదని చెప్పడానికి సందేహం లేదు. ఇది చాలా విచారకరమైన విషయం. బ్రిడ్జిలు కడుతున్నారు, రోడ్లు వేస్తున్నారు అని నెప్పినంతమాత్రమున పరిస్థితి చక్కబడదు. పండిన పంటలను మనము కోల్పోవలసివస్తున్నది. లక్షలకొలది నాగలిమీది వాటిలోని పంటలు దెబ్బతింటున్నాయి. మురుగు కాలువలు మరమ్మత్తు చేసుకుంటే చాలా నష్టాన్ని మనం నివారించుకోగలుగుతారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించలేదనుకుంటే పొరపాటేమీ లేదు. అయితే కొన్ని ప్రాజెక్టులు రూపొందించి చాలా కీర్తిమాలను అమలు తరుపుటకోసం 1953 వ సంవత్సరంలో మేము ఈ నివేదనల గురించి ఆంధ్రరాష్ట్ర ఏర్పాటులో మనవిచేశాం. ప్రత్యేకంగా కొన్ని ప్రాంతములు కొట్టొచ్చినట్లు కనపడుతూ వరదలకు ఎప్పుడూ తరుచుగా పడుతూ వుంటాయి. ఉదాహరణకు కృష్ణా జిల్లాలోని కొన్ని ప్రాంతాలు, ఉదాహరణకు పెడనియొక్క ప్రాంతాలు, ఇంకా ఇటువంటి ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. వీటిలో నష్టం కలుగకుండా ఉండటానికి ఏదైనా ఒక పథకాన్ని రూపొందించి, దానిని అమలుపరచడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తే బాగుంటుందని నా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను. 1955 వ

సంవత్సరంలో వచ్చిన వరదల కంటె యీ యేటి వరదలు తక్కువే. ఎర్ర కాలువ ఒక అడుగు తక్కువ వచ్చినప్పటికీ ఎన్నోచోట్ల గండ్లు పడి కనీవినీ ఎరగనట్లుగా తణుకు తాలూకాలో కూడా నష్టం సంభవించింది. గట్లు బాగు చేయకపోవడం వల్ల కొన్ని కాలువగట్ల మీద మట్టి త్రవ్వుకొనిపోయినచోట్ల గండ్లు పడ్డాయి. ఇళ్లు మెత్తుకోటానికి కాలవగట్ల మీద మట్టి పట్టుకుపోతారని మనకు తెలుసు ఈ విధంగా గట్లు సన్నగిల్లినచోట్ల గండ్లు పడ్డాయి. గట్లు మరమ్మత్తుచేయటంలో శ్రద్ధతీసుకోకపోవడం వల్ల, పీక్ పాయింట్సు వద్ద రాతి గట్లు లేనందువల్ల గండ్లుపడి విపరీతనష్టం సంభవించింది ఎర్ర కాలువ వల్ల చాలా తాలూకాలు నష్టపోయాయి. ఈ కాలువ వరదల వల్ల ప్రతిసంవత్సరం కూడా రైతులు పంటలు నష్టపోతున్నారు. బడ్జట్ సమావేశాల సందర్భంలోను ఇతర సందర్భాలలో కూడా అందరు శాసనసభ్యులు ఏకగ్రీవంగా ఎర్ర కాలువ గురించి చెప్పడం జరుగుతున్నది. అయితే ఏదో చిన్నస్కీము శాంక్షన్ చేశామని చెబుతున్నారు రెండు మూడు లక్షల రూపాయలు ఖర్చయ్యాయి. అవుమల్ లంక స్కీములవంటి చిన్న స్కీముల వల్ల మాచ్చు ప్రయోజనం ఉండదు. ఈ కాలువ పెద్ద స్కీము అనగా ఎర్ర కాలవలు వైడప్ చేసే స్కీము వంటివి అమలుచేయ నట్లయితే మా పశ్చిమ గోదావరి జిల్లాలోని అయిదారు తాలూకాలలో దాదాపు 120,000 ఎకరాలలో పంటలుపోయే ప్రమాదం వుంది. ముఖ్యంగా, తణుకు తాలూకాలో నష్టం సంభవించడం చాలా విచారించవలసిన విషయం.

అంతేకాకుండా, పోలవరం తాలూకాలో కొవ్వూరు కాలవగురించి రెవిన్యూమంత్రిగారికి, ఇరిగేషన్ మంత్రిగారికి నేను ఎన్నోసార్లు చెప్పాను. అది చిన్న scheme. వెడల్పుకూడా కాదు మూడు నాలుగు అడుగులలోతు తవ్వారయ్యేటటువంటిది. దానివలన 4,000 వేల ఎకరాలు సాగు అవుతాయి. దాన్ని నమ్ముకువున్న 20 గ్రామాలు, పోలవరం, కొవ్వూరు తాలూకాలలో వున్నవి. ఇది కోదండరామయ్యగారి special subject. ఆయన లేదు గనుక నేనే దాన్ని గురించి mention చేయవలసివస్తున్నది. అందులో ముఖ్యంగా పశ్చిమగోదావరి జిల్లాలో ఒక కాలేజి వెట్టడంలోగాని, మరేదైనా వెట్టుబాటుదారి ప్రయత్నం చేసి శ్రద్ధవహించలేదని చెప్పడానికి సందేహంలేదు. ఇరి అన్ని ప్రాంతాలలోను ప్రతి college వచ్చిందిగాని, పశ్చిమగోదావరి జిల్లాలో మాత్రమే గత ఐదారు సంవత్సరాలలో ఒక్క government institution కానివ్వండి, college కానివ్వండి, చేసిక రకం ప్రభుత్వం ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. అందువల్ల ఈ జిల్లాకు top priority ఇచ్చి ఎర్ర కాలవ చేసివ్వండి, ఎమ్ములలంక drain చేసివ్వండి, వీటికి ఈ జిల్లాలో top priority ఇవ్వండి. మేము అడుగుతూ వచ్చిన ఈ 2, 3 సంవత్సరములలోనే, మీ పాలయములోనే, మీ కాలం చేసి వెళ్ళారనే మాట ప్రజలలో వీడిపోకుండా

పిటిని వెంటనే తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇది గ్రామాలకు గ్రామాలు కొట్టుకుపోయే విషయం కాబట్టి, దీనికి top priority ఇచ్చి చేయవలసిందని మనవిచేస్తున్నాను. రంగారెడ్డిగారు rules ప్రకారం చేయవలసిన సహాయం అంతా చేశారు. అందులో సందేహం లేదు ఎకరాకు 50 రూపాయలు ఇవ్వండి, లేకపోతే మాకు ఇళ్ళు కట్టిపెట్టండి, లేకపోతే మా భూములకు మరమ్మత్తులు చేసిపెట్టండి అనే విషయం అది భగవంతుడే చేయాలి తప్ప, మానవమాత్రుడు చేయలేడని అందరికి తెలుసు. కోరికలు కోరడం ప్రతివారికి మామూలే. అందులో సందేహం లేదు. అయితే ప్రభుత్వం చేయవలసిన సహాయమంతా చేశారు. అందులో సందేహం లేదు. ఇక రెండవ crop విషయంలో కూడా ప్రభుత్వము జాగ్రత్తగా estimates చేసి, దానికి కూడా ప్రభుత్వం సహాయం చేస్తే, అది మనకు ఉత్పత్తి విషయంలో ఎక్కువగా తోడ్పడుతుందనే విషయం అందరికి తెలుసుమ. అంతే కాకుండా, రోడ్లు కూడా చాలా నష్టపడినాయి. 1956లో సంవత్సరంలో రెండు రోజులు వైళ్ళు ఆగిపోతే, ఈ సంవత్సరం ఐదురోజులు వైళ్ళు ఆగిపోయినాయి, రోడ్లు కూడా సర్వనాశనం అయిపోయినాయి. కనుక స్థానిక పరిపాలనా మంత్రిగారు ఈ రోడ్ల గురించి జిల్లా బోర్డులకు ఎక్కువ grants ఇవ్వవలసిందని కోరుతున్నాను. వెంధువులు కూడా చాలా మరమ్మత్తు చేయవలసినట్టువంటివి ఉన్నాయి. P.W.D. మంత్రిగారు స్వయంగా చూడవలసిన చెరువులు చాలావు 107 ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో, అందులో ముఖ్యంగా మెట్ట తాలూకాలలో ఎక్కువగా ఉన్నారు. అవి వెంటనే repair చేయకపోతే, ఉన్న సస్యంకూడా, వి. కి బస్తాలు కూడా, పంటవు అనే విషయం అందరికి తెలిసిన విషయమే. Permanent basis గా, ఈ చెరువుల మరమ్మత్తులు వెంటనే చేయవలసిందిగా ప్రభుత్వానికి మనవిచేస్తూ నెలవుతీసుకుంటున్నాను.

శ్రీ [illegible] ప్రయత్నం, అధ్యక్షా, ఈమధ్య రెవిన్యూ మంత్రి గారు కృష్ణా, గోదావరి జిల్లాలలో వరదివల్ల దెబ్బతిన్న భూములు గురించి ఒక report ఇచ్చారు. వారు ఇచ్చిన రిపోర్టులో, ఆ ప్రాంతాలకు సహాయం గురించి చెప్పారు. ఆ సహాయం ఇవ్వడానికి సంతోషమే, కాని [illegible] ప్రయోజనం ఉంటుందా లేదా అనేది మనం ఆలోచించాలి. ఎకరాకు 50 రూపాయలు ఇవ్వడం వల్ల ఎవరికి ఉపయోగం ఉంటుందో చెప్పారు. వారు ఇచ్చిన [illegible] వారికి ఇవ్వడం వల్ల ప్రయోజనం ఉంటుంది. కాని [illegible] ఇవ్వడం వల్ల ఎవరికి ఉపయోగం ఉంటుందో చెప్పారు. వారు ఇచ్చిన [illegible] వారికి ఇవ్వడం వల్ల ప్రయోజనం ఉంటుంది. కాని [illegible]

కర్నూలులో ఆంధ్ర గవర్నమెంటు ఉన్నప్పుడు, వైకలూరులో రెండు జిల్లాల శాసనసభ్యులందరిని, ఇంజనీర్లందరిని ఆనాటి ముఖ్యమంత్రి, ఇరిగేషన్‌మంత్రి గార్లు సమావేశపరచారు. ఈనాడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటివారు ఇక్కడ లేనప్పుడు, దేనికొరకు మనము మాట్లాడుతున్నామో నాకు అర్థం కావడం లేదు వరదలు వచ్చి ప్రజలు బాధలు పడినారు. పంటలన్నీ పోయినాయి. ఆ విషయం గురించి చర్చిస్తున్నప్పుడు, ఇక్కడ Irrigation Minister గారు లేరు, ముఖ్యమంత్రిగారు లేరు. రివిన్యూ మంత్రిగారిని కూర్చోపెట్టి వెళ్ళి పోయారు. వారికి బాధ్యత లేదా అంటున్నాను. సగంమంది మాట్లాడిన తరువాత Irrigation Minister వచ్చారు. నిజంగా వరదలవల్ల భూములు మునిగిపోయాయి, ప్రజలు బాధపడుతున్నారు, అనేవిషయంలో వారికి బాధ్యత ఉన్నదా అని అడుగుతున్నాను. బాధ్యత లేదు అంటున్నాను. ముఖ్యమంత్రికి కోపము వస్తుందేమో. కోపమువస్తే నేనుమాత్రం భయపడేవాణ్ణి కాను. అక్కడ ప్రజలు చచ్చిపోతున్నారు. వందలకొలది మైళ్ళవరకు సరస్సువలె వైరులన్నీ మునిగిపోయినవి రివిన్యూ మంత్రిగారు ఏవో లెక్కలు చెప్పారు. పూర్తిగా వారికి తెలియదంటాను. 22 తారీఖునే వర్షాలు కురిసి భూములన్నీ మునిగిపోయాయి. ఈనాటికి 12 రోజులైనది కాని వీరు చెప్పేదాంట్లో 25,000 ఎకరాలు మాత్రం దెబ్బతిన్నవి. మిగతావన్నీ బాగానే ఉన్నాయని వారు సెలవిస్తున్నారు. 4. 5 కోట్లవరకు విలువగల పంట వైతులది పోయింది. అటువంటి పరిస్థితులలో ఏదో కొంత పంటపోయింది. కొంత remission ఇస్తాము. 6 రూపాయలు ఇస్తాము, అంటే ఈ remission ఈ ఆరురూపాయలు ఎవరికి కావాలి అని అడుగుతున్నాను. వాళ్లు అడిగేది ఒకటే. మీరు ఆనాడు వైకలూరులో కూర్చొని, రెండు జిల్లాల శాసనసభ్యులను ఇంజనీర్లను, అందరిని సమావేశపరచి ఆనాడు గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగాను, ఈనాడు ముఖ్యమంత్రిగా ఉన్నవారు Irrigation Ministerగా ఉన్నప్పుడు అక్కడ మంత్రిగారు చెప్పిన మాటలను ఒకసారి దృష్టిలోకి తెచ్చుకొంటే తెలుస్తుంది. కృష్ణాజిల్లాలో బుడమేరు రిజర్వాయరు Diversion Canal, Flood Bank, ఫ్లడ్‌కాలవ, తమ్మిలేరు, ఎనమదుర్రు మురుగు కాలవ ఇవి అన్నీ కూడ వరదళ్ళవల్ల కృష్ణాజిల్లా; పశ్చిమ గోదావరి జిల్లాలలో ఉన్నటువంటి భూములను ముంచివేస్తున్నాయి. అన్నిటికి రిజర్వాయర్లు కట్టాలి. ముష్కుచేరు widen చేయాలి. వీటన్నింటికి కలిపిఇంజనీర్లు ఒకటేమాట చెప్పారు. మమారు వాలుగుకోట్లరూపాయలు ఖర్చుపెట్టాలి, అన్ని అమలుజరిపితే 40 వేల ఎకరాల క్రొత్తేరుభూమిపాగుకు దొరుకుతుంది అన్నారు. కనుక యివి అన్నియు అమలు చేసేందుకు కావలసి వస్తే ఆ ప్రజలమీద betterment tax వేయండి. అది ప్రజలమండి వసూలు చేయిస్తామనే మాకు ఆరోజున పెడ్డాము. నేను ఆరోజున ఆమాట స్పష్టంగా చెప్పాము. ఈనాడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటివారు ఆనాడు మమ్ములను

ఒక్కొక్కరి అభిప్రాయం చెప్పమంటే చెప్పాము. అందరూ Betterment tax కావాలంటే యక్కరానికి రు. 200 వేసినా సరే. ప్రజలను ఒప్పించి ఇప్పిస్తాము అని చెప్పారు. ఆశాడు ఆధంతా విన్నాడు, వెళ్ళారు. 1956 సంవత్సరపు ఆవరదలు పోయాయి. అప్పుడువచ్చిన వరదలకంటె ఈసారి ఒక అడుగు తక్కువ వచ్చిందని యింతకుముందు జూపినిడుగారు చెప్పారు. అయినా, ఎంత నష్టమైందో ఆలోచించమంటున్నాను. Central Government వాడు నాలుగు కోట్ల రూపాయలు flood relief క్రింద లోనుగా ఇస్తామన్నారు. కాని అక్కడ deputation వెళ్ళి Central Government లో అడిగితే, మీరాష్ట్ర ప్రభుత్వము అడగనిది మేము ఏమిచేస్తాము, మీ రాష్ట్రప్రభుత్వమునే అడగండని అని అన్నారు. కాని ఇక్కడ మీరేమి అడగరు. పైగా డబ్బులేదంటారు, అక్కడ వారు ఇస్తామన్నా, మీరు అడగరు. Flood relief సంగతే చూడరు.

The Minister for Irrigation and Power (P. W. D.) (Sri J. V. Narasinga Rao) : **Is there any proof to show that the State Government is not asking the Central Government for funds and the Central Government is willing to give it.**

Mr. Speaker : **Is there any proof that Mr. Kakani Venkataratnam went to Delhi and approached the Central Government also.**

శ్రీ కె. వెంకటరత్నం: లేదండి, అబీకయం చేసి చెప్పుతున్నాను. అక్కడ అక్కడ ఉన్నమంటే M. P. ల నందరిని సమాచేశపరచి S. K. పాటిల్ గారు స్పష్టంగా చెప్పారు Provincial Government చేయనిది మేము ఏమి చేయలేమని. చేసుకోవ్వేది గాలిమోటలు కాదు. ఈమధ్య ఇక్కడికి వచ్చినటువంటి వాళ్ళు ఢిల్లీకెళ్ళి, పంత్‌జీ మినిస్టరుగారి దగ్గరకు మేము కృష్ణా జిల్లావాళ్ళము deputation వెళ్ళాము, మేము అడిగి ఉన్నాము, మేము Betterment tax వసూలుచేసి ఇస్తాము, రైతులమంటే యక్కరానికి 200, 300 రూపాయలు tax వసూలుచేసి 50 పాయింటాయినా అయినదాకు మేము ఇస్తాము. ఫ్లడ్ రిలీఫ్ సంగతి గురించి మాట్లాడితే చెప్పు చేతుల్లో పెట్టుకొని, అయిదారుసార్లు ఈ జిల్లాలోనివారము మేము వెళ్ళడం జరిగింది. మేము ప్రయోజనమేదీ ఉన్నట్లుగా కనిపించలేదు. ఇరిగేషనువాళ్ళు చెప్పినట్లుగా, వాళ్ళు ఎన్ని చూపుతారో చెప్పండి. మన్నేరు ఎంత ఉధృతంగా వచ్చిందో అంటున్నారు. కొలరూ [illegible] ఎంత ఉధృతంగా వచ్చిందో అంటున్నారు. అందుకే ఈ Environmental valley scheme మీద [illegible]

లేరుకుగాని; బుడమేరుకుగాని వాటన్నింటికి Engineers చెప్పిన దానిప్రకారం రిజర్వాయర్లుకట్టి కొల్లేగు, ఉప్పుటేరు widen చేయండి అప్పుడే ఈభూములలో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పోవడానికి అవకాశం ఉంటుంది. అది చేయాలిగాని, ఈవిధంగా తాత్కాలిక సహాయం చేయడంకాదు. రివిన్యూ మినిష్టరుగారు పశ్చిమ గోదావరిజిల్లాలో తిరిగివచ్చారు. వాని ఏమి ప్రయోజనం అంటున్నాను. అక్కడ ప్రజలు బాధపడి పోతున్నారు. అటువంటప్పుడు ఈవిధంగా ఉండడంలో నిజంగా మీకు బాధ్యతలేదనే అంటున్నాను. బాధ్యత లేదని చెప్పనందుకు అన్యథా భావించవద్దు ఈ వరదలవల్ల అక్కడ ప్రజలు ఎంత బాధపడుతున్నారో, ఎంత నష్టపడుతున్నారో, ఇంక రెండు, మూడు నెలలకుగాని మీకు తెలియదు.

వరినారు తెచ్చి మళ్ళి నాట్లు వేసేఆశ ఎవరికీ లేదు. నీరు తీయడానికి చాలకాలము పడుతుంది. అప్పటికి వారు ధారకదు. కొన్నిచోట్ల చాలనష్టము వచ్చింది. గన్నవరం తాలూకా అవుటపల్లి, అల్లాపురం గ్రామాల్లో భూములు మునిగి సర్వనాశనం అయిపోయాయి. అది భరించలేక ప్రజలు ఏలూరు కాలవ మీద మురుగు పోతుందని escape భూములు తెరిచారు. వారిని రిజర్వుపోలీసు వచ్చి అరెస్టుచేసి జైలులో పెట్టారు. జైలులో పెట్టినందుకు కాదుగాని భూములు పోతున్నాయని రైతులు బాధపడుతున్నారు. P. W. D. వారు పోలీసువారికి ప్రాణి రైతులను అరెస్టు చేయించారు. కేసులు వడుస్తున్నాయి. 70 లక్షల రూపాయలు పెట్టి డైవర్షన్ కెనాల్, Flood bank కట్టిస్తామన్నారు. 1958 లో ఇప్పుడున్న చీఫ్ మినిష్టరుగారు foundation stone వేశారు. తరువాత ఎవరి తరంగుతోంది. ప్రతి సంవత్సరము వరదలు వచ్చినపుడు గండ్లుపూడ్చాలా నీరు పోయి రైతులు నర్వనాశనం అవుతున్నవి. లక్షలకొలది నష్టం కలిగిందని అంటున్నారు. మన్ను వేస్తున్నారు కొట్టుకు పోతున్నది. నిర్దిష్ట action తీసుకోలేదు flood bank ఒక సంవత్సరములో పూర్తిచేయవలసింది. గవర్నమెంటు వెంటనే action తీసుకొని భూములను occupy చేసి ఒక సంవత్సరములో పూర్తిచేయాలి. ఇప్పుడు మట్టి కొట్టుకు పోయిన, నష్టం కలిగిన భూములు పరిశీలించడం అవుతోంది. ప్రభావంగా ఇంజనీర్లనుండి ఇంకా నేనేమనగలను. ఎవరికి చెందువంతలో మూడు వంతులు betterment tax వసూలుచేసి కేవిన్ లేదా రెవిన్యూయర్ ప్రకాశం రిజర్వాయర్ బుడమేరు రిజర్వాయర్ కట్టించి కొల్లేరు, ఉప్పుటేరు widen చేసే స్కీమును శాంక్షన్ చేయించవలసిందిగా కోరుతూ వెలువడుతున్నాను.

* శ్రీ యమ్. రంగయ్య (దిండిగుంటూరు): అధ్యక్ష మహాశయులారా, Rule 80 ప్రకారం ఏ వ్యక్తి కూడా తనకు ఎదురుగా కూర్చుని ఉన్నవారిని ఎటువంటి [illegible]

శాఖామాత్యులు శ్రీ రంగారెడ్డిగారిని పంపారు. వారు వైతుబిడ్డ కూడ అవడంవల్ల కష్టసుఖాలన్నీ స్వయంగా తెలుసు. వారు వెళ్లి ఆ భీభత్సాన్నంతా చూచి జరిగిన నష్టం పరిశీలించి రావడం మా అదృష్టమని భావిస్తున్నాము. వారు రెండు రోజులు ఆ ప్రాంతం పరిశీలించి గవర్నమెంటుకు అవసరమైన సిఫారసులు చేశారు. ఈ సందర్భంలో నేను కొన్ని విషయాలు మనవిచేయవలసి ఉన్నది. వలూరు పట్టణము తమ్మిలేరు యొక్క రెండుపాయల మధ్య East తమ్మిలేరు, West తమ్మిలేరు మధ్య నిర్మితమైయున్నది. East తమ్మిలేరు గట్టు త్రవ్వుకొని ప్రజలు ఇళ్లు కట్టుకొనడము వల్ల, పరద రాగానే పొంగి ఊరుమీద పడినది. షందలాది ఇళ్ళు కొట్టుకుపోయాయి. మ్యూనిసిపల్ ట్రావెలర్సు బంగళా, P.W.D. బంగళాలు మునిగిపోవడం, కొన్ని కొంపలు కూలిపోవడం, పైరు పేటు ఆస్తికి నష్టంజరగడం సంభవించింది. ఈ విధంగా తమ్మిలేరు గట్టుమీదనుంచి వలూరు ఔనులోకి నీరు ప్రవహించింది. ఇది కొంతవరకు గవర్నమెంటువారి అశ్రద్ధ అని చెప్పకతప్పదు. వెస్టుతమ్మిలేరు పొణంగివద్దనుంచి శ్రీపఱ్ఱు మీదుగా కొల్లేరులో పోయిపడుతుంది. వెస్టు తమ్మిలేరును widen చేయమని గవర్నమెంటు ఆర్డరుయిచ్చారు. Widen చేయుటలో పాతగట్లుత్రవ్వి కొత్తగట్లు వెడల్పుచేసి పోశారు. ఇంకా కొత్తగట్లు స్థిరపడనందున కొట్టుకుపోయి కొన్ని వేల ఎకరాలు మునిగిపోయింది. ఈ East, West తమ్మిలేరు పాయిల విషయంలో ప్రభుత్వం తగినశ్రద్ధ తీసుకొనకపోవుటవల్ల కొన్ని వేల ఎకరాలకు నష్టం సంభవించింది. కొవ్వలి గ్రామములో మొండికోడు ఉన్నది. ఆ కోడు యొక్క దక్షిణపు గట్టు తగిపోయి వాటవర్తి గ్రామం 1600 ఎకరాలు మునిగిపోయింది. కొవ్వలి, పోతుమారు, చాటవర్తి, పెదపాడు - ఆ ప్రాంతంలో మొత్తము 10, 12 వేల ఎకరాలు మునిగిపోయింది. పెదపాడు ఫిషరీస్ లో రాచకోడు ఉన్నది. దీనిని గురించి రెండుసంవత్సరాలు నుండి ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము. ఆది రెవిన్యూ వారు మాకు సంబంధం లేదని, P.W.D. వారు మాది కాదని అంటున్నారు. ఈ విషయం శ్రీ జె. వి. నరసింగరావుగారు వలూరు వచ్చినప్పుడు చెప్పాను. వారు ప్రత్యేకించి ఆదృష్టాంతములో వెళ్లి [illegible] మా దురదృష్ట వశాత్తు [illegible] పడటంవల్ల [illegible] పెదకాపుర్రు గ్రామాలకు సంబంధించి సుమారు వేల ఎకరాలు మునిగిపోయింది. ఆ ప్రాంతము ఇంకు చేయవలెను. వెస్టు తమ్మిలేరు బాగుచేయవలెను. కొవ్వలి, చాటపర్రులకు ఆవతల తూర్పు మొండికోడుకట్టు బాగుచేయవలెను. వీటిని గురించి వెంటనే తగుచర్యలు తీసుకొనవలెనని మనవిచేస్తున్నాను.

[illegible] గోదావరి [illegible] రామాపురం [illegible] ఎకరాలు మునిగియుండుటం చేసి [illegible] చేస్తున్నాను. [illegible] రామాపురం [illegible] వేలాది ఎకరాలు మునిగిపోయాయి. [illegible]

కాబట్టి యీ పడు ఆక్కడ ఎంత తగ్గించడానికి వీలుంటుందో అంత తగ్గించి, ఆ అదనపు నీరు పశ్చిమగోదావరిలో second crop కు యిస్తే ఎంతో సహాయ పడినవారవుతారని మనవిచేస్తున్నాను.

రైతులకు యిచ్చే relief measures యింకా ఎక్కువచేస్తే బాగుంటుంది పెంకుటిళ్ళు పడిపోయినవారికి రు. 500 లు మొదలు రు 1000 లు వరకు యిస్తామన్నారు. ఇది చాల చిన్న మొత్తము అవకాశం ఉన్నంతవరకు రు 1000 నుంచి 2000 ల వరకు యిస్తే బాగుంటుందని మనవిచేస్తూ యీ అవకాశం యిచ్చినందులకు అధ్యక్షులవారికి అభినందనల తెలుపుతూ విర మిస్తున్నాను.

శ్రీ టి. వి. రామవులు (కొవ్వూరు - రిజర్వుడ్): అధ్యక్షా! వరద ప్రాంతాలు ఎంతవరకు నష్ట పడినవో తెలుసుకొనుటకు రెవిన్యూ శాఖా మాత్యులు వయోవృద్ధులైనప్పటికి వ్యయప్రయాసలకోర్చి మాటిమాటికి వెళ్ళి స్వయముగా చూచి చేయగలిగిన శాశ్వతాలిక ఉపశమనము చేయుటకై ఆర్డర్లు యిచ్చినందుకు చాల సంతోషము. అటువంటి పరిస్థితులలో ఆపద్ధర్మ ముగా ఉత్తర్వులు వేయుట అలవాటయిపోయినది. కాని వరద నివారణకు శాశ్వత చర్యలు తీసుకొనే ఆలోచన, ఆందోళన సాగుతున్నప్పటికి, అది కార్య రూపములో రాకపోవడం ఆ రెండు జిల్లాల దురదృష్టమని నేను మనవిచేయ్యు చున్నాను.

ఎర్రకాలువగురించి గవర్నమెంటు రికార్డులో చెప్పటలో అది "a stream of sorrow" కన్నీటిగాథ అన్నారు. రైతులు చాల బాధపడి వండించు కొన్నపంట తుడుచుకుపోవడం, ప్రజల నివాసాలకు, ఆస్తులకు, ప్రాణాలకు అపార నష్టము కలిగించడం, అందుకు ప్రతి రాజకీయపక్షం ఆందోళన చేయడం మా విన్నపట్టినుంచి ఎరుగుదును. కాని వరదలి శాశ్వత నివారణకు ప్రభుత్వము యింతవరకు వర్షాలు, తీసుకోలేదు. అర్థికంగా అనేక యిబ్బందులు ఉండ వచ్చును. దానిని గురించి గట్టి ప్రయత్నము చేయకపోవడం దురదృష్టకరమైన విషయం. ఇప్పటివరకు ప్రభుత్వము రెమిషన్ గా యిచ్చిన మొత్తము లెక్క తీసి చూస్తే శాశ్వత నివారణకు వర్షాలు తీసుకోవటకు అవకాశమో లాభమో తెలుస్తుంది. అన్ని ఆయిష్టాలని, జిల్లా మంత్రి చూచినా అయినా మేము దీర్ఘ కాలంగా ప్రయోజనకరమైన మనిని యీ విధముగా చెట్టకుంటూ రావడం మంచిది కాదేమోనని మనవి చేస్తున్నాను.

ఎర్రకాలువ ఆయకోని నిలిగా పాశాస్త్రీయంగా రావడమేగాక, అది పంచర లోకరంగా ఉండటంవలన అ ముంపుగ్రామాలకి చుట్టుపక్కలనుండి రోడ్లుగా రోడ్డవటానికి లేదు. అనంకరణలు తీసివేస్తే కొంతవరకు శాంతింప చేయవచ్చునని మనవి చేస్తూ, వాళ్ళు ఆదివాసీ సెజ్లు. అని స్వల్పవ్యయంతో చెయ్యగలిగిన పని తెలుసుకు

రెవిన్యూ మంత్రిగారు ఆ ప్రాంతాలకు వెళ్ళి దర్శించివచ్చినట్లుగానే గత సంవత్సరం, ఫ్లడ్స్ వచ్చినపుడుకూడ, మంత్రిగారు వెళ్ళి చూసివచ్చారు గ్రామాలకు దూరంగా ఉండి, ఎందుకూ పనికిరానటువంటి ప్రాంతాలలో ఉన్న హరిజనుల ఇళ్ళు ప్రతి సంవత్సరం యీ వరదలకు పడిపోవటం, వారికి రు. 80 లు చొప్పున ఇవ్వటము జరుగుచున్నది. వారి ఇండ్లు నీటితో పోయినా, నిప్పులో పోయినా, రు. 80 లే ఇవ్వటము జరుగుతున్నది. ఇది ఒక ఆచారముగా వస్తున్నది. వారి జనుల ఇళ్ళు లోలెవల్ ఏరియాలో ఉండుటవలన, ఏటా ఫ్లడ్స్‌వల్ల పడిపోతున్నవి వరదలవల్ల నష్టపడుతున్న గ్రామాలు నా నియోజకవర్గమునకు సంబంధించినంత వరకు, కలిసాలపాలెం సింగవరం గ్రామాలు గలవు ఇవి రెండూ రెవిన్యూ బోర్డు మెంబరుగారు చూచి, వాటికి వెంటనే ప్రైయారిటీ ఇచ్చి, ఆ గ్రామాల వారికి నివేశనస్థలాలు శాంక్షన్ చెయండి అని అన్నారు. ఫ్లడ్ ఫండ్ ఉన్నదని అన్నారు కొంతవరకు శాంక్షన్ చేశారు అటు తర్వాత వారు కనుక్కొన్న దేమిటంటే, — "ఫ్లడ్ ఎఫెక్టెడ్ పలేజెస్‌రు" అని పేరే ఫండ్ లేదు అని. తర్వాత — గవర్నర్ ఫండ్ ఏదైనా ఉన్నదేమో నన్నారు కొన్నాళ్ళు పోయిన తర్వాత, గవర్నర్ ఫండ్‌కూడ లేదన్నారు. చివరకు "ఏదో తక్కిసవాటితోపాటు ఎప్పుడో వస్తుంది" అనేవరకు వెళ్ళింది. మొన్న, కూడ ఈ రెండు గ్రామాలు పోయాయి. ఆ గ్రామాలకు సంబవిస్తున్న గ్రామాలాన్ని రెవిన్యూబోర్డు సభ్యులు గుర్తించారు గనుక, ఇతరత్రా ఫండ్ లేక పోయినప్పటికీ, వాటికి కొంత డబ్బు శాంక్షన్ చేయాలని అనుకొన్నారు గనుక ప్రభుత్వం సత్వరమే ఆలోచించి, అక్కడ వరదనివారణ స్కీములను అమలు జరుపవలెనని కోరుతున్నాను.

కొవ్వాడమగురించికూడ, నాపాటి సభ్యులు బాపినీడుగారు మనవి చేశారు. అక్కడ వాలుగులక్షల రూపాయలు ఖర్చుపెడితే, వాలుగువేల ఎకరాలు సాగు అవటమేగాక, ఎనిమిది గ్రామాలలో ముంపునివారణ అవుతుంది. ఆ డబ్బు ఖర్చుపెడితే—ముంపునివారణ అవుతుంది; అధికోత్పత్తి అవుతుంది. కాబట్టి, ఇటువంటి చిన్న చిన్న స్కీములను ప్రభుత్వమువారు తొందరలో అమలు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వంవారు అక్కడ గట్టిప్రయత్నం శాశ్వతమైనదిగా చేస్తే చాలా బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇంతవరకూ కూడా, ముంపు అనేది చేలమీద ఉన్నది. ఇంకా తగ్గలేదు. చేలమీద నీరు తగ్గటానికి కొంతటైమ్ పడుతుంది. ఈ సమీక్షము సమాప్తము అయినతర్వాత ఒకసారి ఇరిగేషన్ మంత్రిగారు రెవిన్యూ శాఖామాత్యులు వీలయినట్లయితే ముఖ్య మంత్రిగారు వ్యయముగావచ్చి ఆ ప్రాంతంలో శాశ్వత వరది నివారణోపాయాలను గురించి ఆలోచించి, వాటిని కార్యరూపంలో పెట్టటానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను. ప్రజల తరపున మంత్రి కృతజ్ఞతలు

శాసనసభ్యులు ఏమిచేయాలి ? గవర్నమెంటు ఏమిచేయాలి ?" అనే దానిని గురించి గట్టిగా సమగ్రంగా ఆలోచించటానికి ఒక సమావేశాన్ని ఏర్పాటుచేయాలని మన శాసనసభలో చేయబడిన సలహాను బలపరుస్తూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ ఎన్. శ్రీనివాసరావు : అధ్యక్షా, మన రెవిన్యూ మంత్రిగారు రెండు మూడు రోజులు పశ్చిమ గోదావరి జిల్లాలో వరదప్రాంతాలన్నీ సంచారం చేసి వచ్చారు. వారు సంచారంచేసి, ఇక్కడకు వచ్చిన తర్వాత, మళ్ళీ వెంటనే అక్కడ వరద రావటం జరిగింది. వారు వరద ప్రాంతాలకు వెళ్ళి, అక్కడి వారికి ఏదో తాత్కాలిక సహాయం చేసినట్లుగా వారి స్టేట్ మెంట్ చెబుతున్నది. అందుకు వారికి నా అభినందనలు అర్పిస్తున్నాను. అయితే మా ప్రాంతంలో ఒకసామెతఉన్నది."Thousand people waiting Chataparru Cheruvu-Collector coming- talking myself- granted land"—అని. కొల్లేరు నుండి జల్లేరువరకు నా నియోజకవర్గం ఉన్నది. జల్లేరు నైజాం బోర్డరు కొల్లేరు పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్నది. ఈ కొల్లేరు జల్లేరు చరిత్రను గురించి పద్యాలు వ్రాశాము, పాటలు రాశాము, బుర్రకథలు చెప్పాము, అమ్మవారికి మొక్కాము ఎన్నో చేశాము. కాని ప్రయోజనం ఇంతవరకు ఏమీ జరగలేదు. మా మీద ఏదో కోపంతో ప్రభుత్వంవారు ఏదో చేస్తున్నారనికాదు. ధనం లేదనే విషయాన్నే వారు చెబుతున్నారు. ఈ నాడు ప్రభుత్వమువారు కోట్లాది రూపాయలు మేజర్ ప్రాజెక్టులకొరకు ఖర్చుపెడుతున్నారు. ఇంకా డబ్బు కావలసివస్తే దానికి సంబంధించిన మంత్రిగారు ఢిల్లీ వెళ్ళి మాట్లాడి కొంత ధనాన్ని తెస్తున్నారు చాలా సంతోషము. వారికి నా అభివందనాలు. ఎర్రకాలవ అనేటటువంటిది ఎక్కడో జల్లేరు దగ్గర పుట్టి, ఇవాళ వారిశ్చంద్ర ప్రసాద్‌ను గడగడలాడిస్తున్నది. అమ్మన్నరాజాను వణికిస్తున్నది. కృష్ణాపశ్చిమ కాలువ గారిని కలవరపరుస్తున్నది. డాక్టర్ రంగయ్యగారిని సరిగా వైద్యం చేసుకోనివ్వటం లేదు. శీర్ల బ్రహ్మయ్యగారిని చికాకుపరుస్తున్నది. విశ్వనాథరాజు గారిని ఊపిపోస్తున్నది. ఇన్ని రకాలైన కార్యక్రమాలు చేసేటటువంటి ఆ ఎర్ర కాల్వకు ఎన్ని వేల కోట్ల రూపాయలు కావాలంటే,—పెద్దిరెడ్డి పీపుల్ చెప్పిన చానిబట్టి, మూడుచోట్ల, 80 లక్షల చొప్పున ఖర్చుపెట్టాలన్నారు. అంటే, సుమారు 3 కోట్ల రూపాయలు ఖర్చుపెడితే చాలు. అంతమాత్రం డబ్బు చాలునని సాంకేతిక నిపుణులు చెప్పివారు. ఆ ధనమును ఆంధ్ర ప్రభుత్వం డబ్బునుండి ఖర్చుపెట్టమనటం లేదు. వరద నిరోధక పథకం క్రింద కేటాయించబడిన డబ్బురుండి కొంత ఇందుకు ఖర్చుపెట్టమంటున్నాము. బెటర్ మెంట్ టాక్స్ వేసి, ప్రజల దగ్గరనుండి ధనం వసూలుచేసి ఆ డబ్బుతో అక్కడ ఖర్చుపెట్టమంటున్నాము. నేను ఒక్కటే ఒక్క కోరిక, అనేక సార్లు కోరాను. ముఖ్యమంత్రిగారిని యీ వేదికమండి అదే కోరిక కోరుతున్నాము. మీరేమీ

మాకు చేయనక్కరలేదు. మీరున్నా (ముఖ్యమంత్రిగారు) వ్యవసాయశాఖా మంత్రిగారు, రెవిన్యూశాఖా మంత్రిగారు. ఇరిగేషన్ మంత్రిగారు ఏలూరు వచ్చి ఒకటి రెండు రోజులు ఉండి, టెక్నికల్ పీపుల్‌ను పిలిపించి, శాశ్వతంగా ఏమి చేయటానికి అవకాశం ఉన్నదో ఆలోచించండి. ఆ విధంగా ఆలోచించి, "శాశ్వతంగా ఎర్రకాల్వకు ఏమీ రక్షణ లేదు. దానికి మోక్షం లేదు." అని ఒక విస్తారణచేసి చెప్పండి అప్పుడు, అది మా ఖర్మమనో, లేక, ప్రభుత్వం మర్మమనో, లేక, ప్రభుత్వం ధర్మం కాగలో లనుకొని, నిస్పృహా చెంది "అయ్యా—ఇక మన గతి ఇంత" నని మా నిరోజక వర్గంలో ఉండే ప్రజలకు చెప్పుకొంటాము. లేదా—"అది ఒక దీర్ఘ ప్రణాళికలో చేస్తాము: శతవర్ష ప్రణాళికలో చేస్తాము, ఈ లోపల మీరు పిల్లలు చదవండి, పిరికథలు చెప్పండి, ఏమీ జరిగేదికాదు" అని చెబుతారా?—దానికీ ఒక నమస్కారం చెప్పి, మా ప్రజలకు ఏదో సమాధానం చెప్పుకొంటాము. కాబట్టి వారు వచ్చి, ఏదోఒకటి వెంటనే చేయాలని మా ప్రార్థన. ఈనాడు అన్నిచోట్ల ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అందులో, ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో ఆహారధాన్యం ధరలు ఎక్కువై, బియ్యం దొరకటంలేదని అక్కడి ప్రజలు ఆందోళన చేయటం తమకందరికి తెలుసు. ఏలూరులాంటి ఎక్కువ లేబర్ కలిగిన ప్రాంతంలో తక్షణమే దొరకడిపోలు పెట్టి, రిలీఫ్ మెజర్స్ అమలుజరపాలి. ఏదో కొంతమందికి గొడ్డిగా డబ్బుయిచ్చి, రెండుమూడు రోజులు ఉచితంగా భోజనం పెట్టవచ్చును. అంతమాత్రంచేత లాభంలేదు. అది రిలీఫ్ మెజర్స్ తీసుకోవటంకాదు. మళ్ళీ వంటలు వచ్చేవరకు ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఏరియాలో దొకడిపోలు పెట్టించవలసిందిగా నేను ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

వరద తగ్గినవెంటనే అక్కడ అంటువ్యాధులు రావటానికి చాలా అవకాశం ఉన్నది. ఏలూరు చాలా ఇరుకుప్రాంతం. వీళ్ళచేత బంధింపబడినటువంటిది ఏలూరు. ఏలూరు రెండు ఏరులచేత బంధింపబడి, మూడవవేపున కృష్ణా గోదావరి కాల్వలచేత బంధింపబడి ఉన్నది. అది ఏలూరుకాదు; అది—వీళ్ళఊరు. వీళ్ళచేత, కోళ్ళచేత, పొట్టేళ్ళచేత బాధపడ్డట్టుగా, మేము అనేక మైన బాధలు పడుతున్న ఆ ఏలూరులో ఎక్కువగా ఎపిడమిక్స్ రావటానికి అవకాశం ఉంది. అందుచేత అక్కడ వెంటనే శానిటరీ అరేంజిమెంట్స్ తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. 1955 వ సంవత్సరంలో చంద్రమోళిగారు, రెవిన్యూబోర్డు మెంబరు ఉన్నతన్ గారు ఎర్రకాల్వ ప్రాంతానికివచ్చి, మొలతాడు వీళ్ళలో తిరిగి, అక్కడ ఇళ్ళకోసం (ఆన్ ది స్పాట్) 75 వేల రూపాయలు ఖర్చుపెట్టటం జరిగింది. ఇంటికి 80 రూపాయిలు ఇవ్వండి అని చాటు చెప్పి ఆ డబ్బు ఖర్చు పెట్టటం జరిగింది. అప్పుడు మేము ఓక్కటే కోరాము. ఫ్లడ్ ఎఫెక్ట్ అయిన

ప్రాంతాలు బాగా లోలెవెల్‌లో ఉన్నటువంటి ప్రాంతాలు. ఆ ప్రాంతంలో కేవలం హరిజనుల ఇళ్ళేకాదు, రైతుల ఇళ్ళుకూడ ఉన్నాయి. కాబట్టి, ప్రభుత్వంవారు ఎమర్జన్సీయాస్టు ప్రకారంగా వేసేచోట భూమి ఎక్వయిర్ చేసి, ఫ్లడ్ ఎఫెక్‌టెడ్ పరియాలోనివారికి ఇళ్ళస్థలాలు ఇచ్చి, వేరే ఇళ్ళు కట్టించమని మేము ఆరోజున కోరాము, వారు, ఆవాడు, చాలా ఉత్సాహంతో అవిధంగా చేస్తామని అన్నారు. తర్వాత చేసిందిలేదనుకొండి సాధారణంగా 104 డిగ్రీల జ్వరం ఉన్నప్పుడు తిరుపతి వెంకటేశ్వరుని దగ్గరకు వెడతామని మొక్కుకొంటాము. జ్వరం తగ్గగానే, తర్వాత పోదాములే తిరుపతి - అని అనుకొంటాము. తర్వాత, పెద్ద తిరుపతి కాకపోతే, చిన్న తిరుపతికైనా వెడదాములే - అని అనుకొంటాము. చివరకు ఇంటివద్దనే ముడుపు కట్టుకుందాములే - అని అనుకొంటాము. అది మానవస్వభావం. ఆ విషయంకూడ అదే విధంగా జరిగింది. ప్రభుత్వంవారు రిలీఫ్ మెజర్స్ తీసుకొంటున్నారనుకొండి, రైతులకు అమౌనియమ్ సల్ఫేటు ఇస్తున్నారు. అప్పులు ఇస్తున్నారు. పెంకుటిల్లు పోయినవారికి, తిరిగి ఇళ్ళు కట్టుకోటానికి అప్పులిస్తున్నారు. సరిలోపమే, హెచ్చుతగ్గులతో జన్మించివవారికి, హెచ్చు పౌకర్యాలతో పొందేవారికి, హెచ్చు నదుపాయాలు చేయాలనే నేను ప్రారంభిస్తున్నాను. అదే సమయంలో, మాది జనులుగా ఉన్నవారిని, లాక్ వర్డ్ కమ్యూనిటీస్‌కి చెందినవారిని కూడ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, వారిమొక్క కోరికలు మన్నించాలి. మాకు డబ్బు కొంత విడ్డూరంగా ఖర్చవుతున్నాము. కొంచము నిజ్ఞ అంటుకొంటే కష్టమాత్రమే మనకుటుంబంలో వదలదన్నట్లే, పూర్తిగా కొట్టుకుపోతుంది. కాబట్టి ప్రభుత్వంవారు పదో, పదిహేనువన్నో కోరం పర్మాటు చేసినట్లయితే ఈ మాదాయిలు ఇవ్వటంకంటుండా, మనం ఎక్కువడబ్బు ఇవ్వవలసివచ్చినా కోరమన్నాను. వారికిచ్చే ఎలాట్ మెంట్‌ను బట్టిం మాచ్చేరంది, వాళ్ళు ఇళ్ళు కట్టుకోటానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. ఆఖరుకి ఒక విన్నపమండం మనవి చేస్తాను.

ఈ సందర్భంలో మామూలుగా మానాలక్ష్మి మంచి వర్షములు పడిన తరువాత [illegible] కరవుల కాలంలో అడ్డుపడి వచ్చిన కారణములు కూడ ఈ విధంగా చెప్పారు.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

conference ఒకటి ఏర్పాటు చేయవలసిందని తమద్వారా ముఖ్యమంత్రిగారిని నేను ముఖ్యంగా, ముఖ్యంగా, ముఖ్యంగా కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ. ఎమ్. రాజేశ్వరరావు (దివి - విజయవాడ) : అధ్యక్షా, మొన్న తమ్మిలేరు వరదలు వచ్చినప్పుడు మేము స్వయంగా చూచాము. శ్రీనివాసరావుగారు, కృష్ణావతారంగారు, రంగయ్యగారు, అందరము కూడ ఊళ్ళోనే వున్నాము. అప్పుడు వచ్చిన వరదలను గురించి మేమే కాకుండా, మొకంకు పెద్దలు కూడ ఎన్నడూ కని విని ఎరుగలేదని అన్నారు. ఈ వరదల యొక్క పరిస్థితిని గురించి వేరుగా నేను వర్ణించ నవసరంలేదు. మా యింటి దగ్గరకు కూడ వచ్చినాయి. అయితే ఈ వరదలు రావడానికి ప్రభుత్వమే కారణం అని ఎవరూ నెప్పలేదు. కాని ఒక విషయం మనకు గుర్తుంచుకోవాలి. ఈమ్మిలేరు విషయంలో గట్లు చాలా weak గా ఉన్నాయని గట్టి చేయించవలసిన అవసరం ఉన్నదని, వరదలు రావడానికి 2 నెలల క్రితమే ఆ ప్రాంత ప్రజలు, పిటిషన్ లు పెట్టారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలని మనవిచేస్తున్నాను. తరలని రీతిగా వచ్చి ఎవరు ఏమి చేయలేరు. ఎలాగా particular point దగ్గర weak గా ఉన్నదని, దానిని గట్టిచేయించవలసి వస్తే ప్రమాదం వస్తుందని ముందువాటి చాలా ప్రభుత్వ అధికారులకు తెలియపరచి నప్పటికీకూడ వీలూరు దగ్గరవరకే శ్రద్ధ తీసుకొనిన కారణంచేత యీవలకు అందరూ అనుకున్నట్లు మాడలేకపోవడం వల్లనే, మిగిలిన చోట్ల గండ్లు పడినవి. వరదలు రావడానికి Act of God అని ఎవరు అన్నప్పటికిని ప్రభుత్వాధికారులు యొక్క నిర్లక్ష్యం అనుకు మొమ్మిలేరు పొడవునా పడిన చిన్నచిన్న గండ్లు.

ఇకపోతే మనం ఎక్కడలయినా వరదలువచ్చే ఏరియా ఉన్నాయో అక్కడ ముందుగానే అధికారులు పరిశీలించే కార్యక్రమం తీసుకోవాలని, తీసుకోకపోతే రాబోయే ప్రమాదాలు ఎప్పుడూ తప్పవని మనవి చేస్తున్నాను. (ఇంగ్లీషు) (ఇంగ్లీషు) (ఇంగ్లీషు)

విషయం ఈసారి వచ్చిన వరదలవల్ల రుజువు అయినది. ఏమైనప్పటికి యిక్కడ యింతగా మనం ఏమన్నించుకోవలసిన పనిలేదు. ప్రభుత్వమును తాము చేయగలిగినంత సహాయం చేయమని విజ్ఞప్తిచేయడంకంటే వేరే చేయగలిగించేమి లేదు. ఏటూరుతో వచ్చిన వరదల తీవ్రతను గురించి వర్ణించడానికికూడ అలవి కాదు. పెంకుటిళ్ళతోసహా కడిపోయినాయి. ప్రభుత్వంవారు చేస్తున్నటువంటి సహాయానికి కృతజ్ఞత తెలుపుతూ ఆ సహాయాన్ని అధికంచేసి వరదలవలని బాధ పడిన ప్రజలందరికి యిబ్బందికరంగా సహాయం చేయడానికి ప్రయత్నం చేయాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. Speaker: Will the Minister for Irrigation and Power make any statement?

**Sri J. V. Narsinga Rao :* I have got a short statement to make.

The Krishna-Eluru canal had breached for a length of about 150 feet. It has been fully made up and the supply to the Canal restored.

There was also a breach near Eluru due to a breach in the Thammileru banks. Both the breaches in the Thammileru banks and the Eluru canal have been made up and supply restored.

Godavari : The Enamanduru drain, itself a continuation of Errakaluva has breached extensively near Bhimavaram. This has been fully made up and there is no flow there now.

There were breaches on Eluru Canal near Pulla near Tadepalligudem. These are being made up and the latest report is being awaited.

ఈ సందర్భంలో తమ సెలవు తీసుకుని కొన్ని విషయాలు చెప్పదలచు కున్నాను, కొందరుమిత్రులు "ఇది ప్రభుత్వంయొక్క అసమర్థత, కేంద్రప్రభుత్వం దయతల్చకపోవడం వీరు అడ్డుపెట్టడంవలన" అని చెప్పారు. అది చాల అవ్యాయం. కాపనమతంలో, విష్ణుమూ మీ సమాచారంలోను చొల్లాపనివారు చెప్పాలి గాని కాసనమత సిద్ధాంతాలతో పొల్లాపోవాడు ఎవరూ చెప్పరు. ప్రతి బడ్జెట్ సమావేశంలోను నేను చెపుతూనే ఉన్నాను. అదెంట్లీలో ప్రశ్నల సందర్భంలో కూడ నేను ఎన్నోసార్లు చెప్పాను. గోదావరిపైన flood control scheme, ఎల్లూ రాలవ scheme, తమ్మిలేరు scheme, ఉప్పుటేరు widening scheme, బుడ మేరు diversion scheme యివన్నీ కేంద్రప్రభుత్వానికి పంపించాము. రెండవ పంచవర్ష ప్రణాళికలో 12 కోట్లకు పైగా కావాలని మొదలే కోరాము.

దానిని తగ్గించి 9 కోట్లు చేశారు. అంశాలు మాత్రం చెప్పించాను ఇంకా సమయం ఉన్నదని అనుకున్నాను గాని లేదు. అందుచేత జ్ఞాపకం ఉన్నంతవరకు చెపుతాను. వారు దానిని మళ్ళీ తగ్గించి 8 కోట్లు చేశారు. 8 కోట్లకు తగ్గించిన తరువాతకూడా కొంత కార్యక్రమం ఆరంభించి పని చేస్తూనే ఉన్నాం. మళ్ళీ 6 మాసాల క్రితం జరిగిన సమావేశంలో దానిని తగ్గించి 1.25 crores చేశారు. అప్పుడు నేను ఎందుకు యింత తగ్గించారని చాల తీవ్రంగా విమర్శించవలసి వచ్చింది. U. P. కి యిచ్చిన 9 కోట్లను తగ్గించి 8.25 కోట్లో ఎంతో చేశారు. ఆంధ్రకు మాత్రం ఇంక disproportionate గా 50% కంటె తగ్గించడం ధార్మ్యంకాదు. ఇది అక్రమము అన్యాయం అని బోల్డాడిక వాళ్ళలో నేను ఒక్కణ్ణి వారు పునరాలోచిస్తామని చెప్పారు. ఇంకా తుదినిర్ణయం తీసుకోలేదు. దాని తరువాత రెండు protested letters కూడ వ్రాశాను. మేము భర్తు చేస్తున్నదంతా కోటి 50 లక్షల చిల్లర ఉన్నది. రెండవ ప్రణాళికలో మీరు 1.25 లక్షలకు తగ్గిస్తానంటే అది యింతవరకు చేసిన కార్యక్రమానికే సరిపోదు. ఇంకా రెండు సంవత్సరాలు ఈ కార్యక్రమం అరువవలసిఉన్నది. ఈ కార్యక్రమం ఆపివేయండి, కాదు అని స్పష్టంగా వారి దృష్టికి తెచ్చింది. నేను ఎప్పుడు చూసినా కనుకుంటున్నా flood control కు యింత ఎక్కువ డబ్బు కావాలి మీరు తెప్పించడం లేదు, చాల అన్యాయం చేస్తున్నారు అని నిష్కర్షగా చెపుతూ వచ్చాను. మొన్నసెప్టెంబర్ లో జరిగిన Irrigation సమావేశానికి మన్నూ మున్నూ వెళ్ళకండి నాకు ఈ విషయం మరచి వేశాను. వాళ్ళు పదో ప్రయత్నం చేస్తామన్నారు. ప్రతిపాదనలు తయారుచేసుకున్నారు. ఏ విశ్వాసము లేకుండా 10 లక్షలో 15 లక్షలో ఎక్కువ యిస్తామని చెప్పారు. 5 లక్షలు సరిపోను కనీసం యింకొక 2 కోట్లు అయినా యివ్వాలి. మాకు original 3 కోట్లు యిస్తే 4 కోట్లకు పెరిగింది. ఆ 3 కోట్లు ఇవ్వకపోతే ఈ 2 సంవత్సరాలలో ఎక్కువలో ఎక్కువ కొద్దిగానో మా ప్రాంతానికి సేవచేసి ఉండేవాళ్ళం. చెప్పవలసి యింతగట్టిగా చెపుతున్నాను. ఇవన్నీ వేరు వారికి తెలియజేసి ఉన్నాము. అన్ని reports లో ఉన్నవి. మీరు ఆంధ్రదేశాన్ని గురించి U. P. ని గురించి ఈ తీరుగా విమర్శించడం అన్యాయం. ఇంకా ఎన్నో విషయాలు ప్రస్తావించవలసి ఉన్నది. సమయం లేదు. ఇంతటితో ముగిస్తాను.

అన్నారు. Record చూడని, వ్యవహారాలు తెలియని మంత్రి చెప్పాడేమో, పదో ఊహాగానంతో 2 రాళ్ళు వేసి మూడవరాయికూడా వేద్దామనే పద్ధతితో రెచ్చిపోతే దానికి జవాబులేదు. పదో వారి ఉపన్యాసాలు విని ఈ విషయం చెప్పడంలేదు. Budget speech లో కూడ చెప్పబడింది. మొన్న గవర్నరుగారి ఉపన్యాసంలోకూడ మా commitments యింత ఉన్నది. మూడుకోట్లకు తగ్గించారు. ఇది సరిపోదు. కేంద్రప్రభుత్వానికి మేము తెలుపుతున్నామని సూచనచేశారు. విషయాలు ఈతీరుగా ఉన్నాయని మీతో మనవిచేస్తున్నాను. ఇంజనీర్లు అంతా ఎక్కడి పనివారు అక్కడ ఉండడంవల్ల reports చాల తక్కువ అందినవి. Up-to-date గా నేను Special Chief Engineer గారిని విచారిస్తే యిదిపుడో వచ్చినదిగాని యింకావివరాలులేవు. కావాలంటే ఈ సమావేశం లోపలనే పూర్తి వివరాలు తెప్పించి కార్యక్రమం ఎంతవరకు చేశామో చెపుతాను. Permanent measures విషయంలో మన్యూనిసిపలిటీలు కూడ ప్రభుత్వం తక్కువ ప్రాధాన్యతతో తక్కువ అవసరం అని ఎప్పుడూ భావించలేదు. Flood control measures ను తీసుకునితీరాలి అని ఎన్నో దినాలనుండి కేంద్రప్రభుత్వానికి ప్రాస్తున్నాం. తప్పించలేదుగాని, ఎట్టకాలమకుగాని నీధులు నిలిచిన తదుపరి ఎప్పుడైనా irrigation scheme గా తీసుకోవలసిన కుంటే దాని కాలపరిమితి తూమములకు అవసరమయ్యే డబ్బుమీ తెలియచేసిన తదుపరి తీసుకోవచ్చునని ఇప్పుడు మాప్రాంతం flood control measures గా తీసుకోవాలని చెప్పాం. అది ఇంకా ఆలోచనలో ఉన్నది. ఈ స్కీములు కేంద్ర ప్రభుత్వానికి పంపడానికి ఎంతోకాలం అయింది. ఎప్పుడో పూర్తయి ఉండాలి. ఇప్పటికి widening పూర్తయి dredging కావాలంటే విషయం అర్థంలేని ఆలస్యమే. మనకి foreign exchange కావాలి. ఇది flood control scheme. తక్కువ అవసరమనేసి ఎప్పుడో చేయవచ్చునని కాదనికూడ వారి దృష్టికి తెచ్చుకున్నాము. Foreign exchange విషయం తెలియచేయలేదు. ఇంత పేద ఆదాయానికి అంత కార్యక్రమం నిర్వహించడం కష్టం. మీకు యొక్క అవసరాన్ని ప్రభుత్వం చాల చక్కగా గుర్తించిందని మీ దృష్టికి తెచ్చుకున్నాము. సాధారణంగా బారాలు వేసి flood banks ఎక్కువ చేయాలనే ప్రయత్నాలు చేస్తారు. ఇంజనీరింగ్ కూడ తప్పకుండా అయివుండి, ఎప్పుడూ పీలు అంటే ఆపేయడం కూడ చేయవచ్చు. కాబట్టి ప్రభుత్వాన్ని ఒప్పించడం, వారికి మన్ను ఎంతవరకు అవసరమో [illegible] Secretary to Secretary [illegible] నేను వెళ్లి చెప్పవచ్చును. Planning Commission Member దగ్గరకూడ [illegible]

చేయవలసింది ఏమి ఉన్నది ? ఏ కార్యక్రమంలో లోపం జరుగుతోంది సభ్యులే ఆలోచించుకోవాలి.

శ్రీ కె. వెంకటరత్నం : ఇరిగేషన్ మంత్రి గారి మీద నేనేమీ complaint చేయలేదు. పార్లమెంటు సభ్యుల సమావేశంలో కేంద్ర ఇరిగేషన్ మంత్రిగారైన శ్రీ ఎన్. కె. పాటిల్ గారు 'మీ రాష్ట్ర ప్రభుత్వం బుడమేరు రిజర్వాయరు సరిగా చేయలేదు ; మేము ఏమి చేస్తాము' అని చెప్పారు. ఆ విషయమై నేను చెప్పాను. ఎవరిని నిందించాలని నేను చెప్పలేదు. కేంద్ర ప్రభుత్వం బుడమేరు రిజర్వాయరుకై డబ్బు ఇస్తామన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం తిరుకోవడని పాటిల్ గారు చెప్పిన విషయాన్ని నేను ప్రస్తావించాను. హోసింగ్ గారి వద్దకు డిప్యూటేషన్ వెళ్లినపుడు కూడా 'మీ రాష్ట్ర ప్రభుత్వం అడుగనిదే మేము ఏమీ చేయలేము; వారు ఇప్పుడు ఆవశ్యకం లేదంటున్నారు' అని చెప్పారు. ఎవరి మీద నేరారోపణ, నిందారోపణ నేను చేయలేదు.

మిస్టర్ స్పీకర్ : కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇస్తామన్నా రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా లేదని' అనేది serious allegation. మీరు రిజర్వులేకుండా అడ్డగోలుగా మాట్లాడితే ఎట్లా?

శ్రీ కె. వెంకటరత్నం : అక్కడ రికార్డు ఉన్నది.

మిస్టర్ స్పీకర్ : I put you to the proof. మేము ఇస్తామన్నా మీ ప్రభుత్వం అనలేదని. అది మాకందే papers తీసుకురండి. Otherwise how can we accept ? How can the Assembly take seriously the statement of a member who says 'మీ ప్రభుత్వం అడగలేదు ; అసలు మేము అన్నలేదు. మీరు కోరండి' మేము అన్నామని చెప్పడం కి ? It is a very serious allegation upon our Government. If it does so, it ought not to be allowed for any length of time. అలాంటి తీరులో మాట్లాడవద్దు. Particularly after the reply, it is an unwarranted statement. You must bring papers.

శ్రీ [illegible] : [illegible]

శ్రీ ఎన్. శ్రీనివాసరావు : మంత్రిగారు బుడమేరు diversion scheme గురించి చెప్పారు. ఎట్టకాలువ పైన మూడు పథకాలలో ఒకటి తీసుకున్నారని పేపర్లలో వచ్చింది. ఆ విషయమై మనవిచేస్తారా ?

మిస్టర్ స్పీకర్ : అక్కరలేదు.

* శ్రీ కె. వి. రంగారెడ్డి : అధ్యక్షా ! ఈ విషయమై 12 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు, అందరూకూడ ఒక విషయమై ఏకీభవించే మాట్లాడారు. Permanent గా, తిరిగి రాకుండా ఏర్పాట్లు చేయాలని నేను మొదట చెప్పిన స్టేటుమెంటులో ఈ విషయమై చెప్పలేదని అన్నారు. Permanent గా ఏమి చేయాలనే విషయమై నేనేమీ వివరాలు చెప్పలేదు కాని ఒక్కమాట మాత్రం చెప్పాను ఈ విషయమై ఇంజనీర్ల సలహా తీసుకుని వారి సలహాల ప్రకారం పనులు చేయడానికి ప్రభుత్వం తీర్మానించింది అని మనవి చేశాను. అంతకంటే ఎక్కువగా చెప్పవలసిన పనిలేదు. ఈ మిత్రులు చెప్పినవికూడ ఇంజనీర్ల అభిప్రాయం ప్రకారం చేయవలసినదే. ఇంజనీర్ల అభిప్రాయం తీసుకోవాలి. ఒకరు ఒక విధంగా కట్టలంటారు. ఒకరు diversion చేయవలె నంటారు మరొకరు రిటర్వాయరు కట్టవలెనంటారు. కాబట్టి ఇంజనీర్లు చెప్పిన ప్రకారం చేయవలసి ఉంటుంది. అవిధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఇంతకంటే ఎక్కువ సమాధానం చెప్పవలసిన అవసరం లేదు. మాట్లాడిన మిత్రులందరు యథార్థ విషయాలనే చెప్పారు, కాని ఏదీ అతిశయోక్తిగా చెప్పలేదని నేను మనవి అభినందిస్తున్నాను. ఎంతనష్టం కలిగిందో నేను మొదటే స్పష్టంగా చెప్పాను. ప్రతి గౌరవ సభ్యుడు అదే నష్టం, అంతే కలిగిందని అనవలసిన అవసరంలేదు. అయితే ఎక్కువ, తక్కువ అని కొన్ని శబ్దాలు చెప్పారు. జాగ్రత్తగా మాటిమట్లాడితే నేను చెప్పినది సామాన్యమే అని తెలుస్తుంది. నేను కలిగిన నష్టాన్ని ఎకరాలలో చెప్పాను. ప్రతి వేలు ఎకరాలలో సరిగా ఉండదు. కొంత వేలవచ్చును అనవచ్చు ప్రతి వేల ఎకరాలలో సరిగా ఉండకపోవచ్చును 50 వేల ఎకరాలలో [illegible]

తుందేకాని తక్కువకాదు. నేను ఎకరాలలో చెబితే వారు ఎంకెలలో చెప్పారు అంతేకాని నష్టం వారు చెప్పినది, నేను చెప్పినది ఎటిగా ఉంది. ప్రభుత్వం సమయానికి చర్య తీసుకుని చేయవలసిన సహాయంచేసినది అని సెలవిచ్చారు. అందుకు వారికి కృతజ్ఞత తెలుపుతున్నాను. ప్రభుత్వం ఇంటి 80 రూపాయిలు ఇవ్వడానికి అంగీకరిస్తే, 50 రూపాయిలు ఇవ్వమనిసూచించి ఒక గౌరవసభ్యులు చెప్పారు. వారికిచ్చే సహాయం ఒకేవిధంగా లేదు ఎన్నో విధాలుగా ఉంది అందుకే 50 రూపాయిలు వేరే ఇచ్చే ఏర్పాటు చేసి మొదట్లో మనవిచేసి ఉంటిని. 80 రూపాయిలు ఇళ్లు కట్టుకోవడానికి, [illegible] రూపంలో 15 రూపాయిలు ఈ విధంగా వారికి 45 రూపాయిలు వరకు ఇస్తూ, దుతోంది. విత్తనాలు ఇవ్వాలని కూడ మిత్రులు సూచన చెప్పారు. నేను ఎన్ని గ్రామాలు తిరిగినా మాకు విత్తనాలు అక్కరలేదు. మా రైతులు చాల విత్తనాలున్నాయని చెప్పారు. వారు ఇవ్వాలని కలెక్టరు ప్రయత్నిస్తాడు. అదనుకూడ లాభంలేదు, అవసరంలేదని వారికి చెప్పారు. అయినప్పటికి వారు ఎక్కడ ఉన్నప్పటికి ఎవరు కోరినా ఇవ్వాలని ఆర్డరు ఇవ్వబడ్డది. ఈ విధంగా వారికి సహాయం చేయబడుతోంది. ఎక్కడ పంటలు బొస్తగా పోయి, అక్కడ relief works ప్రారంభించడానికి ప్రభుత్వం అంగీకరించారు. పిల్లలు అడుగు వద్దని అంగీకరించారు. పంట చెడిపోయిన స్థలాల్లో రెండవపంటకు ప్రభుత్వం ప్రత్యేకంగా నీరు ఇప్పించే ప్రయత్నం చేయమని ఆర్డరు చేసింది.

ఇంకా, వారికి అమ్మోనియం అవసరము ఉంటే అడుకూడి యివ్వవలసినదని చెప్పి అన్నివిధాలా సాకర్యములు కలిగించివందువల్ల యివన్నీ కాక వేరే ప్రతి ఎకరానికి 50 రూపాయలు యిచ్చే అవసరము లేదన్నారు. వారు చెబుతూన్న నష్టము అనేక కారణాలవల్ల కావచ్చు. మూడుటోల్లరూపాయలు పంట నష్టపడినదంటే మూడుకోట్లు యివ్వడమనేది సాధ్యమా, గౌరవ సభ్యులే ఆలోచించవలసినది. సాధారణ పరిస్థితులలో కలిగిన నష్టమునుంచి ఆర్థికంగా వారిని రక్షించడానికి ఏ సహాయము ప్రభుత్వము చేయవలెనో ఆ సహాయము ప్రభుత్వముచేసినదని నేను మనవి చేస్తున్నాను. ఇంట్లకొరకు వేయిరూపాయలనుంచి పాలసు వేల రూపాయలవరకు యివ్వవలెనని గౌరవ సభ్యులు చెప్పినారు. అయితే వేమ ప్రభుత్వంలో [illegible] పెంకుటిళ్ళకూడ పాలసు వేలు అయిదువేలు రూపాయలతో కట్టినవి ఉన్నవి. పడిపోయినవన్ని చిన్నవిగా చేస్తే, పాడుబడినవన్నీ ప్రభుత్వము కట్టాలి యివ్వడమనేది [illegible] పాలసు వేలు, అయిదువేలు వేసి రూపాయలనుంచి వేయిరూపాయలవరకు యివ్వవలసినదని అనడం, వీలుకాదుకాబట్టి ఏ విధముగా ఉచితముగా [illegible]

పంచాయతీరోడ్లు మొదలయిన వాటికొరకు. యింకా యితరసహాయముకొరకు ఇంతడబ్బు ప్రభుత్వము యిస్తుందని అంకెలలో అంగీకరించలేదు రివిన్యూ మినిస్టరుపోయి వచ్చిన తరువాతకూడ అనేకచోట్లనుంచి నష్టం కలిగినట్లు రిపోర్టులు వచ్చినాయని కొంతమంది గౌరవసభ్యులు అన్నారు వచ్చి ఉండవచ్చు. మొట్టమొదట నేను గౌరవ సభ్యులకు చెప్పాను. కలెక్టరుగారి రిపోర్టు ప్రకారం 84 వేల ఎకరాలకు నష్టం కలిగింది. కొన్నిచోట్లనుంచి రిపోర్టు రాలేదు కనుక దాదాపు లక్ష ఎకరాలవుతుందని మొట్ట మొదటనే మనవి చేశాను లక్ష ఎకరాలుగాని రెండు లక్షల ఎకరాలుగాని ప్రభుత్వము యింత డబ్బువరకు సహాయము చేయాలని చెప్పలేదు. కిస్తు అడుగకూడదని. వారికి రెండవ సేద్యానికి నీళ్ళు యిన్వవలసినదని. ఎరువులు యివ్వవలసినదని ఏ సూత్రాలు ప్రభుత్వము చెప్పిందో అవన్నీ యింకా ఎన్ని ఎకరాలకు నష్టము కలిగివా వాటన్నిటికి యివ్వవలసినదిగా కలెక్టర్లకు ఆర్డర్లివ్వబడ్డాయి. కనుక నష్టపడిన వారందరికి ప్రభుత్వమువారి ఆర్డరు ప్రకారము సహాయము జరుగుతుంది కనుక ఆదికూడ ఆక్షేపించవలసిన విషయముకాదు. రాకపోకల సౌకర్యములులేక, డబ్బులేక రైతులందరు మంత్రిగారినిపిలుసుకునిచెప్పలేకపోయినందువల్ల సరైన విషయాలు తెలయలేదేమోనని ఒక వ్యాఖ్యానించారు. ఏ తే రివిన్యూమినిస్టరు మొత్తం ఎనిమిది తాలూకాలకుపోయి ప్రతియిల్లు ప్రతి చేనుచూచి ప్రాసిన విషయము కాదు. అలాగే రైతులువచ్చిచెబితేనే ప్రాసినవివయము కాదు. ప్రభుత్వాధికారులుప్రతిగ్రామానికి వెళ్ళి ఫలా గ్రామాలు వరదలవల్ల నష్టపడినవో స్వయముగా విచారించి యివిన రిపోర్టుఆనుసరించే నేను గౌరవసభ్యులకు తెలిపినాను. నేను చూచినది రెండురోజులు మాత్రమే. రెండురోజులలో 8 తాలూకాలలో జరిగిన నష్టాన్ని చెప్పడం సాధ్యముకాదు. వారము రోజులలోకూడ సాధ్యముకాదు. ప్రభుత్వోద్యోగులు 8 తాలూకాలలో ఉండే గ్రామాలకుపోయి వటేలు పటాదారుల రిపోర్టులతెప్పించి స్వయముగా చూసిచెప్పిన విషయాలు గనుక అవి యథార్థమునకే అనుకూలంయని మనవి చేస్తున్నాను. వీలూరు పట్టణము గురించి యేమీ చెప్పలేదని ఒకరన్నారు. అది నిజమే. నేను వీలూరుగాక 30-40 గ్రామాలు చూశాను. ఏ గ్రామంగురించికూడ వివరముగా చెప్పలేదు. కాబట్టి వీలూరు పట్టణంగురించి కూడ చెప్పలేదు. వీలూరు తాలూకాలో 116 గ్రామాలు, విజయవాడ తాలూకాలో 7 గ్రామాలు అనిచెప్పాను గాని ఫలా గ్రామం చూశా వివరముగా అయినదని దేన్నిగురించి చెప్పలేదు. వీలూరు పట్టణముగురించి కూడ చెప్పలేదు. వీలూరు పట్టణము అంతాపరిశీలించామని కాదు ఎక్కడ చక్కర్లు కొట్టిందీ మాత్రమేమనం. పరిశీలించగలిగిందో చూశాను. ఆ వివరాలన్ని చెప్పాలంటే ఒక్కగ్రామంగురించి చెప్పవలసివుంటుంది. కనుక అవివరాలు చెప్పలేదు. మానిమోషా పట్టణము చూచినట్లు చెప్పలేదు. అంతవిస్తీర్ణంలో విషయాలు తెలుసుకోవలసిన

శ్రీ యస్. కె. వి. కృష్ణావతారం : రెవెన్యూమంత్రిగారు చెలవిస్తూ ఇండ్లు పడిపోయినవారికి 30 రూపాయిలే కాకుండా 15 రూపాయిలు కలప కూడ ఇస్తామని చెప్పారు. వారి మామూలు rules ప్రకారం అక్కడ ఏదయినా unreserve forest వున్నట్లయితే ఆ అసామి వెళ్ళి కొట్టుకొని తెచ్చుకొన్నట్లయితే 15 రూపాయిల వరకు వినియోగించడము వుందని చెలుస్తోంది అక్కడ forests లేకపోయినట్లయితే ఆ కలప నిమిత్తము వారికి 15 రూపాయిలు ఇస్తారా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి : డబ్బురూపములో ఇచ్చినట్లయితే 30 రూపాయిలకు బదులు 45 రూపాయిలు అంటున్నాము. 30 రూపాయిలు డబ్బురూపములోను మిగిలిన 15 రూపాయిలకు చాటాకులుగాని. కట్టలుగాని ప్రభుత్వమే చెప్పించి ఇస్తారు వారి కష్టము కాకుండా 15 రూపాయిల చెలగల కట్టలు ఇస్తారు.

The House then adjourned till Half Past Eight of the Clock on Tuesday, the 4th August, 1959.